http://www.agnidharanews.com

# అగ్నిధార

విశాల విప్లవ కణిక

శుక్రవారం 2 మే 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# వాళ్ల వలలో పడొద్దు

## పంతాలకు పోయి సమ్మె చేయొద్దు

- తెలంగాణ ఆర్టీసీ ఇప్పుడిప్పుడే లాభాల బాటలో పయనిస్తోంది
- ఇది మీ సంస్థ. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది
- రాష్ట్రంలో గత పదేళ్లు ఆర్థిక దోపిడీ జరిగింది
- ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి
- కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవద్దు
- మాజీ సీఎం కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్లు అప్పు చేసి పదవి దిగి వెళ్లిపోయారు
- ఆ డబ్బులన్నీ ఎక్కడికి పోయాయో ఆనవాళ్లు తెలియడం లేదు
- ప్రభుత్వానికి ప్రతినెలా రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తోంది
- గత ప్రభుత్వం చేసిన అప్పులపై కిస్తీలకు రూ.6 వేల కోట్లు పోతోంది
- ప్రతి నెలా ఉద్యోగుల జీతభత్యాలకే రూ.6 వేల కోట్లు పోతోంది.

**హైదరాబాద్**

మాజీ సీఎం కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పు చేసి పదవి దిగి వెళ్లిపోయారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఆ డబ్బులన్నీ ఎక్కడికి పోయాయో ఆనవాళ్లు తెలియడం లేదన్నారు. కేసీఆర్ చేసిన అప్పుల వడ్డీలు చెల్లించేందుకే రూ.1.58 లక్షల కోట్లు అప్పు చేయాల్సి వచ్చిందన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మే డే వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. " కేసీఆర్ రూ. లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మిస్తే.. అది మూడేళ్లకే కూలిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1000 గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తున్నాం. తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. సమ్మె యోచనలో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమ్మె ఆలోచన వీడాలని.. ఏదైనా సమస్యలు ఉంటే చర్చిద్దామని.. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుందని అన్నారాయన. రవీంద్రభారతిలో గురువారం జరిగిన మేడే ఉత్సవాలలో ఆయన మాట్లాడుతూ.. - మిగతా3లో

## కులగణనలో దేశానికే ఆదర్శం

- తెలంగాణ మోడల్ తీసుకోండి
- జన గణనలో కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయం
- ఈ విషయంలో దేశానికి మార్గదర్శకంగా నిలిచాం
- దేశంలో అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయి.



## మీకు అండగా ఉంటాం

- ఉగ్రవాదంపై ప్రపంచం గుడ్డిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయి
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలను తాము మద్దతిస్తాం
- ఉగ్రవాదంపై భారత్ కు రక్షణ చర్యలు తీసుకునే హక్కు ఉంది
- భారత్‌కు అమెరికా అండగా నిలబడుతుంది
- భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంది
- ఆ దేశ రక్షణ కార్యదర్శి స్పష్టం చేసిన సంగతిని రాజ్ నాథ్ సింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడి



## కర్రెగుట్టలపై సాయుధ బలగాలు

- మావోయిస్టుల కోసం అన్నివైపులా నుంచి గాలింపు
- ఆపరేషన్ కగార్‌లో భాగంగా పది రోజులుగా సాయుధ బలగాలు కూంబింగ్
- కర్రెగుట్టలలో 20వేల మంది సాయుధ బలగాలు అన్ని వైపుల నుంచి భారీగా సెర్చ్ ఆపరేషన్

**ములుగు**

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రె గుట్టలను భద్రతా బలగాలు పూర్తిగా స్వాధీనపర్చుకున్నాయి. మావోయిస్టుల కోసం అన్నివైపులా నుంచి గాలింపు కొనసాగిస్తున్నాయి. వేల సంఖ్యలో మావోయిస్టులు తలదాచుకున్నారన్న సమాచారంతో.. ఆపరేషన్ కగార్‌లో భాగంగా పది - మిగతా3లో

## తెలుగులో జవాబులు.. మార్కుల కేటాయింపుపై స్పష్టత ఇవ్వండి

- గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు పిటిషన్ల దాఖలు
- తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారు
- "ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ.
- మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలి"



**హైదరాబాద్**

టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు దాఖలుచేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టు మరోసారి విచారణ చేపట్టింది. మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోసారి మూల్యాంకనం చేసేలా టీజీపీఎస్సీని ఆదేశించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. కొంతమంది అభ్యర్థులు మెయిన్స్ ఫలితాలపై అపోహపడుతున్నారని కోర్టుకు తెలిపారు. నిపుణుల పర్యవేక్షణలోనే మూల్యాంకనం జరిగిందని వివరించారు. తెలుగులో జవాబులు రాసిన వాళ్లకు మార్కులు ఏవిధంగా కేటాయించారని టీజీపీఎస్సీని న్యాయస్థానం ప్రశ్నించగా... ఆయా సబ్జెక్టుల నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించారని తెలిపారు. ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి - మిగతా3లో



## ఎవరినీ వదిలిపెట్టం..

- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వార్నింగ్!
- 1990 నుంచి కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నడుపుతున్న వారిపై ప్రధాని మోదీ జీరో టాలరెన్స్ పాలసీని అవలంభించారు
- మన పౌరుల ప్రాణాలు బలిగొని ఉగ్రవాదులు యుద్ధంలో విజయం సాధించామనుకుంటే పొరపాటే
- ఉగ్రవాదం నిర్మూలించే వరకు తమ పోరాటం కొనసాగుతుంది
- ఇది మోదీ సర్కార్.. ఎవరినీ వదిలిపెట్టదు

## తెలంగాణలో కులగణన తూతూమంత్రమే

- రాహుల్, కాంగ్రెస్ పార్టీలకు భయపడి మేం నిర్ణయాలు తీసుకోం'
- స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోంది
- మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టింది
- హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోంది
- కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది



**ఢిల్లీ**

వచ్చే జనగణనలో కులగణన చేర్చుతూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం తర్వాత ప్రతిపక్ష పార్టీలు రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కుట్రలు, కుతంత్రాలు చేశారని, ముస్లింలందరినీ బీసీల్లో చేర్చారన్నారు కిషన్ రెడ్డి. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం తమ ఘనతేనని చెప్పుకుంటున్న కాంగ్రెస్ కు స్ట్రాంగ్ కౌంటరిచ్చారు కిషన్ రెడ్డి. తాము రాహుల్ గాంధీకో, కాంగ్రెస్‌కో భయపడి కులగణన నిర్ణయం తీసుకోలేదన్నారు. జనగణనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఏమన్నారంటే.. జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయించడం పట్ల.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ కులగణన చరిత్రపుటల్లో నిలిచిపోనుంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తర్వాత - మిగతా3లో




## బర్త్, డెత్ రికార్డులతో ఓటరు జాబితా అనుసంధానం!

- కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం!
- ఓటరు జాబితాను ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేసేందుకు వీలుంటుందని చెప్పింది.
- మరణాలకు సంబంధించిన డేటాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకోనున్నట్లు వెల్లడి
- నమోదైన మరణాలకు సంబంధించిన సమాచారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు సకాలంలో అందే అవకాశం

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# మీకు అండగా ఉంటాం






**ఢిల్లీ:** ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలకు తాము అండగా ఉంటామని అమెరికా స్పష్టం చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సేకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేశారు. గురువారం హెగ్సే కు ఫోన్ చేసి మాట్లాడారు రాజ్‌నాథ్ సింగ్ . ఈ క్రమంలోనే పాకిస్తాన్ కు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తుందనే చరిత్ర ఉందనే విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు రాజ్ నాథ్. ఉగ్రవాదంపై ప్రపంచం గుడ్డిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెగ్సే కు తెలిపారు రాజ్ నాథ్. దీనిలో భాగంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలను తాము మద్దతిస్తామన్నారు హెగ్సే. ఉగ్రవాదంపై భారత్ కు రక్షణ చర్యలు తీసుకునే హక్కు ఉందని హెగ్సే పేర్కొన్నారు. భారత్‌కు అమెరికా అండగా నిలబడుతుందని ఆ దేశ రక్షణ కార్యదర్శి స్పష్టం చేసిన సంగతిని రాజ్ నాథ్ సింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

**పాకిస్తాన్ కవ్వింపు చర్యలు..**

కాగా, నియంత్రణ రేఖ(ఎల్‌ఓసీ)తోపాటు అంతర్జాతీయ సరి హద్దు వెంబడి పాకిస్తాన్ సైన్యం కవ్వింపు చర్యలు ఆగడం లేదు. భారత్–పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంది. ఎల్‌వోసీ దగ్గర వరుసగా ఏడోరోజూ(గురువారం) పాక్ కాల్పులు జరిపింది. కుప్వారా, యూరి, అఖ్నూర్ సెక్టార్‌లో పాక్ కాల్పులను భారతసైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఎల్‌ఓసీ వెంబడి పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లం ఘించడం ఇది వరుసగా ఏడోరోజు కావడం గమనార్హం. మరో వైపు అరేబియా సముద్రంలో యుద్ధవాతావరణం నెలకొంది. భారత్, పాకిస్థాన్‌లు యుద్ధనౌకలను మోహరించాయి. గుజరాత్ పోరుబందర్ వద్ద భారత్ యుద్ధనౌకలు.. సైనిక సన్నద్ధతలో భాగంగా విన్యాసాలు చేస్తున్నాయి. బుధవారం సైతం ఎల్‌ఓసీలో పాక్ కాల్పులు కొనసాగగా... భారత జవాన్లు ప్రభావవంతంగా బదులిచ్చారు. జమ్మూకశ్మీర్‌లో నాలుగు సరిహద్దు జిల్లాల్లో కవ్వింపు చర్యలు కొనసాగాయి. చిన్నపాటి ఆయుధాలతో కాల్పులు జరుపుతుండడంతో ప్రాణనష్టం జరగడం లేదని అధికారులు పేర్కొన్నారు. పహల్గాంలో ఉగ్రవాద దాడి జరిగిన తర్వాత పాకిస్తాన్‌పై భారత ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. సింధూనది జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. దాంతో పాక్ సైన్యం ఆగ్రహంతో రగిలిపోతోంది. సరిహద్దులో భారత సైన్యమే లక్ష్యంగా నిత్యం కాల్పులకు దిగుతోంది. దీన్ని భారత్ సైన్యం ధీటుగా తిప్పికొడుతోంది. అదే సమయంలో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇప్పటికే భారత్ స్పష్టం చేసింది.

## సొంత ప్రపంచంలో బతుకుతున్నారు..

# బాబా రాందేవ్‌పై కోర్టు అసహనం






**ఢిల్లీ:** ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్‌పై ఢిల్లీ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. హమ్‌దార్డ్ సంస్థకి చెందిన రూ అఫ్జాపై మరో వీడియో విడుదల చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తాము అలా చేయకూడదని ఆదేశించినప్పటికీ.. అవమానకరమైన వ్యాఖ్యలతో రూ అఫ్జాపై రామ్‌దేవ్ మరో కొత్త వీడియోను రూపొందించారని, ఇది కోర్టు ధిక్కారం కిందకు వస్తుందని పేర్కొంది.

రాందేవ్ బాబా కొత్త వీడియో విషయాన్ని హమ్‌దార్డ్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దానికి జస్టిస్ అమిత్ బన్సాల్ తీవ్రంగా స్పందిస్తూ.. రామ్‌దేవ్ ఎవరి నియంత్రణలో లేరని ఆయన చేష్టలు బట్టి అర్థమవుతోంది. ఆయన తన సొంత ప్రపంచంలో బతుకుతున్నారు అని వ్యాఖ్యానించారు. అయితే ఆయన తన ఆలోచనలను తనలోనే ఉంచుకోవాలని, వాటిని బయటకు వ్యక్తపరచవలసిన అవసరం లేదని జడ్జి వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో గతంలో ఇచ్చిన ఆదేశాలను ఆయన ఉల్లంఘించారనేది స్పష్టం అవుతోందని.. కాబట్టి కోర్టు ధిక్కరణ కింద ఆయనకు తమ ఎదుట హాజరు కావాలని నోటీసులు జారీ చేస్తామని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో.. తాజా వీడియోలను సోషల్ మీడియాలోని అన్ని ప్లాట్‌ఫారంల నుంచి తొలగిస్తామని బాబా రాందేవ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. దీనికి సంబంధించిన వారంలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని.. ఈ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి వాదనలు వింటామని జస్టిస్ అమిత్ బన్సాల్ తెలిపారు. పతంజలికి చెందిన గులాబ్ షర్బత్‌ను ప్రచారం చేసే క్రమంలో.. హమ్‌దార్డ్ రూఅఫ్జాను తక్కువ చేస్తూ బాబా రామ్‌దేవ్ తీవ్ర చేష్టకు దిగారు. రూఅఫ్జా ద్వారా వచ్చే ఆదాయాన్ని మదర్సాలు, మసీదుల నిర్మాణానికి నిధులు సమకూర్చేందుకు వినియోగిస్తున్నారని రామ్‌దేవ్ ఆరోపించారు. షర్బత్ జీహాద్ అంటూ రూఅఫ్జాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అవి టాయిలెట్ క్లీనర్‌లని, వాటి నుంచి ప్రజలను రక్షించడమే తమ ఉద్దేశమంటూ వ్యాఖ్యానించారు. అలాగే.. అదే ఈ గులాబ్ షర్బత్ (పతంజలి సంస్థకు చెందిన పానీయం) తాగితే.. గురుకులాలను నిర్మించవచ్చు. పతంజలి విశ్వవిద్యాలయాన్ని విస్తరించవచ్చని మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై విచారణ చేపట్టాల్సిందిగా హమ్‌దార్డ్ కోర్టును ఆశ్రయించింది. రామ్‌దేవ్ వ్యాఖ్యలు సమర్థించలేనివని, దిగ్భ్రాంతికి గురిచేశాయని ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు కోర్టు వ్యాఖ్యానించింది. ప్రకటనలు, సోషల్‌మీడియా పోస్టులతో సహా ఆన్‌లైన్ కంటెంట్‌ను వెంటనే తొలగిస్తామని రామ్‌దేవ్ తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈహామీని ధృవీకరిస్తూ అఫిడవిట్ సమర్పించాలని కోర్టు ఆదేశించింది. అయినా కూడా ఆయన మరో వీడియో విడుదల చేయడంతో కోర్టు అగ్గిమీద గుగ్గిలం అయ్యింది. ఇదిలా ఉంటే.. పతాంజలి ఉత్పత్తుల విషయంలో రామ్‌దేవ్ బాబా కోర్టు మెట్లెక్కడం ఇదేం కొత్త కాదు. గతంలో తప్పుదోవ పట్టించే ప్రకటనల వ్యవహారంలో పతంజలి ఆయుర్వేద్ సంస్థ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా, ఎండీ ఆచార్య బాలకృష్ణ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే. ఆ ప్రకటనల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ కూడా జరిగింది. ఇకపై అలాంటి యాడ్స్ ఇవ్వబోమని వారు కోర్టుకు విన్నవించారు. ఆ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం.. వారిపై ధిక్కరణ కేసును మూసివేసింది. అయితే, తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ధర్మాసనం హెచ్చరించింది.

## పహల్గాం ఉగ్రదాడిపై విచారణ..

# పిటిషనర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడిపై న్యాయ విచారణ చేపట్టాలన్నా ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. పాకిస్తాన్‌పై ప్రతీకార చర్యలకు భారత సైనికులు సన్నద్ధమవుతున్నారు. ఈ సమయంలో భద్రతా బలగాల నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీయొద్దని సూచించింది. ఈ సందర్భంగా ఆ పిటిషన్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు సుప్రీంకోర్టు జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ఇది చాలా సున్నితమైన అంశం. ఈ సమయంలో భద్రతా బలగాల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయొద్దు. దేశం పట్ల బాధ్యతాయుతమైన విధిని నిర్వహించండి. మేము దర్యాప్తు చేసే నిపుణులం కాదు. దేశంలో ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి నడవాల్సిన తరుణమిది' అంటూ పిటీషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. అదే సమయంలో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం పిటిషనర్‌ను హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వద్దని కోరారు. అనంతరం, సుప్రీంకోర్టు ఆదేశాలతో పిటిషనర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

**దేశం పట్ల మీకు బాధ్యత లేదా?**

సుప్రీంకోర్టు జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి పిల్ దాఖలు చేసే ముందు బాధ్యతతో వ్యవహరించండి. మీకు దేశం పట్ల బాధ్యత ఉందా? అని ప్రశ్నించారు. అందుకు పిటిషనర్ మాట్లాడుతూ.. దేశంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్న కాశ్మీరీ విద్యార్థుల భద్రతపై ఆందోళనతో ఈ పిల్ దాఖలు చేసినట్లు తెలిపారు. పహల్గాం దాడి తర్వాత కాశ్మీరీ విద్యార్థులపై దాడులు పెరిగే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

**కాశ్మీరీ విద్యార్థుల కోసం**

అదే సమయంలో విద్యార్థులకు అండగా జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తీసుకున్న చర్యల్ని ప్రస్తావించారు. పహల్గాం దాడి తర్వాత సీఎం ఒమర్ అబ్దుల్లా ఇతర రాష్ట్రాల్లో ఉన్న కాశ్మీరీ విద్యార్థుల రక్షణ దిశగా చర్యలు తీసుకున్నారని, జమ్మూ కశ్మీర్ మంత్రులను ఇతర రాష్ట్రాల మంత్రులతో సంప్రదింపులు జరపాలని ఆదేశించారనే విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఆ పిల్‌పై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు విముఖత వ్యక్తం చేసింది. ఇది సరైన సమయం కాదు. ప్రతి పౌరుడు దేశానికి అండగా నిలుస్తున్న వేళలో ఇలాంటి పిల్‌లు దాఖలు చేయడం సరైన చర్య కాదు' అని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఖ

## ఎవరినీ వదిలిపెట్టం..



పహల్గాంలో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వార్నింగ్ ఇచ్చారు. దాడికి కారణమైన ఎవరినీ వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు కేంద్రమంత్రి నివాళులర్పించారు. దేశ రాజధాని ఢిల్లీలో బోడో సామాజికవేత్త ఉపేంద్రనాథ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1990 నుంచి కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నడుపుతున్న వారిపై ప్రధాని మోదీ జీరో టాలరెన్స్ పాలసీని అవలంభించారన్నారు. ప్రభుత్వం వారిపై బలంగా పోరాడుతుందన్నారు. మన పౌరుల ప్రాణాలు బలిగొని ఉగ్రవాదులు యుద్ధంలో విజయం సాధించామనుకుంటే పొరపాటేనన్నారు. ఉగ్రవాదం నిర్మూలించే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది మోదీ సర్కార్ అనీ.. ఎవరినీ వదిలిపెట్టదని హెచ్చరించారు. ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వారికి తప్పనిసరిగా శిక్ష పడుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అది ఈశాన్య ప్రాంతమైనా.. వామపక్ష తీవ్రవాదం ఉన్న ప్రాంతం అయినా, కశ్మీర్‌పై ఉగ్రవాద నీడ అయినా ప్రభుత్వం అందరికీ బలమైన సమాధానం ఇస్తుందన్నారు. ఎవరినీ వదిలిపెట్టబోమని.. దేశంలోని ప్రతి అంగుళం నుంచి ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని సంకల్పించినట్లు పేర్కొన్నారు. ఈ పోరాటంలో 140 మంది భారతీయులే కాకుండా ప్రపంచం మొత్తం భారత్‌లో నిలుస్తుందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రపంచంలోని అన్ని దేశాలు ఐక్యంగా ఉన్నాయన్నారు. ఉపేంద్రనాథ్ విగ్రహం ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. బోడో సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా వారి భాష, సంస్కృతి, అభివృద్ధి కోసం పోరాడిన చిన్న తెగులకు ఈ విగ్రహం కీలకమైందన్నారు. బోడోఫా విగ్రహం బోడో సమాజంపై మాత్రమే కాకుండా అన్ని చిన్న తెగలపై కూడా గౌరవాన్ని పెంచుతుందన్నారు.

## బర్త్, డెత్ రికార్డులతో

## ఓటరు జాబితా అనుసంధానం!

ఓటర్ల జాబితాల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడం, ఓటింగ్ ప్రక్రియను మరింత సౌకర్యంతంగా మార్చేందుకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం కీలక నిర్ణయం తీసుకున్నది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా అనుసంధానించనున్నట్లు వెల్లడించింది. మరణాలకు సంబంధించిన డేటాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకోనున్నట్లు పేర్కొంది. దాంతో ఓటరు జాబితాను ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేసేందుకు వీలుంటుందని చెప్పింది. నమోదైన మరణాలకు సంబంధించిన సమాచారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు సకాలంలో అందే అవకాశం ఉందని.. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంతవరకు నిరీక్షించాల్సిన అవసరం లేకుండానే రిజిస్ట్రార్ జనరల్ నుంచి వచ్చిన సమాచారంతో వెంటనే బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమాచారాన్ని ధ్రువీకరిస్తారని ఈసీ తెలిపింది. దాంతో చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి వేగంగా తొలగించేందుకు అవకాశం ఉంటుంది. ఎన్నికల నిబంధనలు–1960 ప్రకారం.. జనన, మరణాల నమోదు చట్టం–1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారం తెలుసుకునేందుకు వీలుందని చెప్పింది. అలాగే, ఓటర్ల సీనియర్, స్టార్ నంబర్ స్లిప్‌లో ప్రముఖంగా కనిపించేలా ఓటర్ స్లిప్‌ని సవరించింది. ఆయా నంబర్ల ఫాంట్‌ని పెంచనున్నట్లు పేర్కొంది. దాంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలిగ్గా గుర్తించవచ్చని చెప్పింది. పోలింగ్ అధికారులు సైతం జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే అవకాశం ఉంటుందని చెప్పింది. అదే సమయంలో బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ ప్రకటించింది. ఎన్నికల సంబంధిత విధులను నిర్వహిస్తున్న సమయంలో, ఇంటింటికీ వెళ్లిన సమయంలో ప్రజలు బీఎల్‌ఓలను గుర్తించేందుకు ఐడీ కార్డులు ఉపయుక్తంగా ఉంటాయని చెప్పింది. అయితే, ఈ ఏడాది మార్చిలో జరిగిన ఈసీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి పాల్గొన్న సమావేశంలో ఎన్నికల కమిషన్ మూడు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలు వచ్చే బిహార్ ఎన్నికలకు ముందు అమలులోకి తీసుకువచ్చేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తున్నది.




## అట్టారి-వాఘా బోర్డర్ పూర్తిగా మూసివేత

**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ మధ్య ఉన్న అట్టారి–వాఘా బోర్డర్‌ను గురువారం పూర్తిగా మూసివేశారు. గడిచిన వారం రోజులు బోర్డర్ రూట్లో జనం రెండు దేశాలకు ప్రయాణించారు. షార్ట్ టర్మ్ వీసాలున్న పాకిస్తానీయులు దేశం విడిచి వెళ్లాలని పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో కేంద్ర సర్కారు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి అట్టారి–వాఘా బోర్డర్ క్రాసింగ్ పాయింట్‌ను పూర్తిగా క్లోజ్ చేశారు. గురువారం రోజున ఒక్కరు కూడా వాఘా బోర్డర్ దాటినట్లు ఆనవాళ్లు లేవు. బుధవారం రోజున 125 మంది పాకిస్థానీలు ఇండియా దాటి వెళ్లారు. దీంతో గత ఏడు రోజుల్లో దేశం విడిచి వెళ్లిన పాకిస్తానీయుల సంఖ్య 811కు చేరుకున్నది. పాకిస్థాన్ వీసాలు ఉన్న 15 మంది భారతీయ పౌరులు కూడా పాకిస్థాన్‌లోకి ప్రవేశించారు. దీంతో ఆ సంఖ్య 23కు చేరుకున్నది. ఏప్రిల్ 22వ తేదీన పెహల్గామ్‌లో దాడి జరిగిన తర్వాత పాకిస్తానీయులు దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇండియాను వీడి వెళ్లే సార్క్ వీసాదారులకు ఏప్రిల్ 26, మెడికల్ వీసాదారులకు ఏప్రిల్ 29 వరకు డెడ్‌లైన్ విధించారు. మరో ఇతర 12 కేటగిరీల వీసాలు కలిగి ఉన్న ప్రజలకు డెడ్‌లైన్‌ను ఏప్రిల్ 27 వరకు పెట్టారు.



# వాళ్ల వలలో పడొద్దు

-మొదటిపేజీ తరువాయి

"తెలంగాణ ఆర్టీసీ ఇప్పుడిప్పుడే లాభాల బాటలో పయనిస్తోంది. ఇది మీ సంస్థ. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది. రాష్ట్రంలో గత పదేళ్లు ఆర్థిక దోపిడీ జరిగింది. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి. ఏదైనా సమస్య ఉంటే సంబంధిత మంత్రితో చర్చించండి. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి.అణా పైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు. అంతా మీ కోసమే ఖర్చు చేస్తాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. అందుకే ఒకసారి ఆలోచించండి. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి. నమ్ముకున్న మీకు అండగా ఉంటా అని సీఎం రేవంత్ ఆర్టీసీ కార్మికులను ఉద్దేశించి అన్నారు. ఇంకా ఆయన మే డే ప్రసంగంలో ఏం చెప్పారంటే.. కార్మికుల చెమట చుక్కలే ప్రపంచ అభివృద్ధికి బాటలు వేస్తున్నాయి. ప్రపంచంలో ఎన్ని విప్లవాలు వచ్చినా కార్మికుల ఉద్యమం ప్రత్యేకం. తెలంగాణ సాధనలో సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ కార్మికులు, అసంఘటిత కార్మికుల పాత్ర మరువలేనిది. తెలంగాణలో కార్మికులను ఆదుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ముందుకువెళుతున్నాం. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉందంటే మీ సహకారం ఎంతో ఉంది.

సింగరేణి లాభాలలోకార్మికులకు వాటా ఇచ్చి బోనస్ ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వానిది. గత పదేళ్ల నిర్లక్ష్యంతో విద్యుత్ వ్యవస్థ కుప్ప కూలే పరిస్థితి వచ్చింది. ఒక పద్ధతి ప్రకారం నష్టాలను నివారిస్తూ ముందుకు వెళుతున్నాం. ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపట్టాం. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. కార్మికులకు మేలు చేయడమే మా ప్రభుత్వ విధానం. అసంఘటిత కార్మికుల కోసం గిగ్ వర్కర్స్ పాలసీని త్వరలో తీసుకురాబోతున్నాం. ఇది దేశానికి రోల్ మోడల్ గా నిలవబోతోంది గత పదేళ్లలో విధ్వంసం జరిగింది. గత ప్రభుత్వం కార్మికుల పట్ల వివక్ష చూపింది. ఆర్టీసీ కార్మికుల సమ్మెను అణచివేసి 50 మంది కార్మికులను పొట్టన పెట్టుకున్నారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది. ఇది మీ సంస్థ. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది.

ప్రభుత్వానికి ప్రతినెలా రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తోంది. గత ప్రభుత్వం చేసిన అప్పులపై కిస్తీలకు రూ.6 వేల కోట్లు పోతోంది. ప్రతి నెలా ఉద్యోగుల జీతభత్యాలకే రూ.6 వేల కోట్లు పోతోంది. ప్రతి నెలా రూ.22 కోట్లు వేల కోట్లు వస్తే తప్ప.. ప్రభుత్వ కనీస అవసరాలు తీరవు. సర్పంచ్‌లకు బకాయిలు గత ప్రభుత్వం పెట్టిపోయిందే. ఎక్కడ దొరికితే అక్కడ అడ్డగోలుగా అప్పులు తెచ్చారు. ఆర్థికంగా ఇంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంటే.. కొత్త డిమాండ్లు చేస్తే ఎలా? ఏమైనా సమస్యలుంటే కూర్చొని పరిష్కరించుకుందాం. ఉట్టి తెగిపడాలని మాజీ సీఎం రోజూ శాపనార్థాలు పెడుతున్నారు. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపడదని మాజీ సీఎం గుర్తుంచుకోవాలి. కపట నాటక సూత్రధారి మళ్లీ బయటకు వచ్చాడు.. నమ్మి మోసపోవద్దు" అని సీఎం చెప్పారు. గత పాలకులు 50 వేల కోట్లు కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్ పెట్టారు. 1 లక్షా 20 వేల కోట్లు ఇతర విభాగాల్లో పెండింగ్ పెట్టి వెళ్లారు. సర్పంచులకు బకాయిలు గత ప్రభుత్వం ఘనకార్యమే కదా. మేం అధికారం చేపట్టే నాటికి ప్రతీ సంస్థలో 8 లక్షల 29 వేల కోట్లు మా చేతికి అప్పు పెట్టి వెళ్లారు.

రాష్ట్రంలో గత పదేళ్లు ఆర్థిక దోపిడీ జరిగింది. లక్ష కోట్లు పెట్టి ఆయన కట్టిన కాళేశ్వరం మూడేళ్ళకే కూలింది. ఈ 15 నెలలు నేను, నా సహచర మంత్రులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నాం. కెసిఆర్ చేసిన గాయాన్ని ప్రజలు ఇంకా మరిచిపోలేదు. అసెంబ్లీకి మీరు పంపిన పిల్లలు ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేయలేదు.. కనీసం ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా అవకాశం ఇవ్వండి. కపటనాటక సూత్రధారి(కేసీఆర్‌ను ఉద్దేశించి..) మళ్లీ బయలుదేరిండు. ప్రజలు అప్రమత్తంగా ఉండండి. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు అని రేవంత్ ప్రసంగించారు.

నూతన రాష్ట్రంగా ఏర్పాటైన నాటికి మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రూ.8.15 లక్షల కోట్ల అప్పుల్లోకి ఎందుకు పోయింది? రాష్ట్రం అప్పులపాలయితే.. కేసీఆర్ కుటుంబానికి పత్రికలు, ఛానెళ్లు, ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి?కనీసం ధర్నా చౌక్‌లో నిరసన తెలిపే హక్కు లేకుండా దాన్ని మూసివేశారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా మన కోర్సులు లేవు. వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచాలని నిర్ణయించాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం.

# తెలంగాణలో కులగణన తూతూమంత్రమే

- మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్ష పార్టీలు.. రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి.. కుట్రలు, కుతంత్రాలు చేశారు.

ముస్లింలందరినీ.. బీసీల్లో చేర్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి.. ప్రజలను మతం పేరుతో విడగొడుతూ.. మతఘర్షణలు సృష్టించిన కాంగ్రెస్ పార్టీ.. కులాల పేరుతోనూ.. సమాజాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలపై, బీసీలపై కపటప్రేమను చూపించడం ఒక్కటే కాదు.. వీలు చిక్కినపుడల్లా విషం కక్కిన సందర్భాలు కూడా చరిత్రలో ఎన్నో ఉన్నాయి. ఎస్సీ అయిన రామ్‌నాథ్ కోవింద్ గారిని, ఎస్టీ అయిన ద్రౌపది ముర్ముగారిని రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినపుడు.. వ్యతిరేకించి తమ పార్టీ అభ్యర్థులను బరిలో దింపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న మాదిగ రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించేందుకు.. మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పూర్తి వివరాలు అందజేసిన తర్వాత.. ఎస్సీ వర్గీకరణకు మార్గం సుగమమైంది. వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన.. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. కాంగ్రెస్ పార్టీ మొదట్నుంచీ కూడా.. బీసీలపట్ల మొసలికన్నీరు కార్చుతోంది. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ఏనాడూ పనిచేయలేదు. 2018లో జాతీయ బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానికే దక్కుతుంది. 2019లో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకోసం 10% రిజర్వేషన్ ను అమల్లోకి తీసుకొచ్చింది. సమాజంలోని అన్ని వర్గాలకు సరైన న్యాయం జరగాలని.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' నినాదంతో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నాం. మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించి వారి సాధికారిత కోసం, వారికి ఆత్మగౌరవం కల్పించిన ఘనత మోదీ గారిది. ముస్లిం మహిళలపై 'ట్రిపుల్ తలాక్' వంటి అనాగరికమైన విధానాలను రద్దు చేసి..ముస్లిం మహిళలకు హక్కులు, అధికారాన్ని కల్పించిన ఘనత మోదీ ప్రభుత్వానిది. సమాజంలోని ఏ ఒక్క వర్గానికీ.. తమను పట్టించుకోవడం లేదు.. అనే భావన రానీయకుండా మేం పనిచేస్తున్నాం. 1881 నుంచి 1931 కులగణన జరిగింది. కానీ స్వాతంత్ర్యానంతరం కులగణన జరగకూడదని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని ప్రకారం 1951 నుంచి నేటివరకు ఏనాడూ కులగణన జరగలేదు. మొదటినుంచీ కాంగ్రెస్ పార్టీ కులగణనకు వ్యతిరేకంగానే ఉంది. నెహ్రూ, మౌలానా ఆజాద్ వంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కులగణన పట్ల బహిరంగంగానే విముఖత వ్యక్తం చేశారు. మండల్ కమిషన్ ఇచ్చిన నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు. 6 సెప్టెంబర్, 1990 నాడు.. పార్లమెంటులో రాజీవ్ గాంధీ మాట్లాడుతూ.. దేశంలో బీసీలకంటే ముస్లింలు విద్యాపరంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనకబడి ఉన్నారని, వారికి చేయూత అందించాలని చెప్పారు. బీసీలను పక్కనపెట్టి ముస్లింల హక్కుల గురించి మాట్లాడారు. అంతే తప్ప బీసీలకు న్యాయం చేసే విషయంలో ఒక్క మాట కూడా సానుకూలంగా మాట్లాడలేదు. 2010లో నాటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు.. కులగణనపై మంత్రులతో సబ్ కమిటీ వేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అదే సమయంలో, 2010లో బీజేపీ పక్షనేత సుష్మాస్వరాజ్ గారు.. నాటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ గారికి లేఖ రాస్తూ.. తమ పార్టీ కులగణనకు అనుకూలంగా ఉన్నామని లేఖ రాశారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని పక్కనపెట్టి.. 2011లో జనగణన చేసింది. బీజేపీ మొదట్నుంచీ కులగణనకు సంపూర్ణమైన మద్దతును తెలియజేస్తోంది. కానీ ఇది రాజకీయ అస్త్రంగా కాకుండా.. సామాజికంగా అన్ని వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడేలా ఉండాలనేది బీజేపీ ఆలోచన. దేశంలో కులగణన జరిగితే.. సామాజిక, ఆర్థిక పరమైన లబ్ధి పేదలకు అందించడంలో ఈ డేటా ఉపయోగపడుతుంది. సంక్షేమపథకాలు, రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలు చేసేందుకు జనగణన డేటా ఉపయుక్తం అవుతుంది.

ఇది మా ప్రభుత్వ స్పష్టమైన వైఖరిని ప్రస్ఫుటం చేసింది. కానీ, 2011లో జనగణనతో పాటుగా కులగణన చేయడాన్ని నాటి హోంమంత్రి చిదంబరం.. వ్యతిరేకించారు.

బీజేపీ తరపున.. చాలా సందర్భాల్లో అమిత్ షా గారు మాట్లాడుతూ.. జనగణన చేపట్టినపుడు కులగణన చేస్తామని చెప్పారు. గతంలో సుష్మాస్వరాజ్ గారు ఇచ్చిన లేఖ ఆధారంగా.. మా పాలసీ మేరకు.. ఇవాళ మేం జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయం తీసుకున్నాం. ఇవాళ, కాంగ్రెస్ అండ్ %జూజ్ క్ాం% కంపెనీలు.. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తున్నాయి. మోదీ సర్కారు తీసుకున్న ఈ సానుకూల నిర్ణయం.. తమ ఘనత అన్నట్లు రాహుల్ గాంధీ చెప్పుకోవడం సిగ్గుచేటు. రాహుల్ గాంధీకో, కాంగ్రెస్ పార్టీకో భయపడి బీజేపీ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదు. ఎద్దులబండి కింద కుక్క.. మొత్తం బండిని తానే మోస్తున్నానని అనుకుంటుంది. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా.. తాము చెప్పినట్లే ప్రభుత్వాన్ని నడిపిస్తామని చెప్పుకుంటోంది.ఇది హాస్యాస్పదం. 2010లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ కమిట్‌మెంట్ తో అయితే.. నిర్ణయం తీసుకున్నామో.. దానికి కట్టుబడి ముందుకెళ్తున్నాం. దేశానికి, సమాజానికి ఏ నిర్ణయం వల్ల మేలు జరుగుతుందో ఆలోచించి.. నిర్ణయం తీసుకుంటాం. ఆ నిర్ణయాలు తీసుకునే సత్తా బీజేపీకి, ఎన్డీయేకు, మోదీ గారి నాయకత్వానికి ఉంది. ఆర్టికల్ 370 రద్దు, రామజన్మభూమి, ట్రిపుల్ తలాక్, %+ూ% వంటి ఏ నిర్ణయాన్నయినా.. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే నిర్ణయాలు తీసుకుంటాం. మేం చేపట్టబోయే కులగణనలో.. ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలను బీసీల్లో చేర్చబోం. మత ప్రాతిపదికన ఎవరినీ బీసీల్లో చేర్చే ప్రసక్తే లేదు. రాజ్యాంగ విరుద్ధమన్న న్యాయస్థానాల తీర్పుకు విరుద్ధంగా బీసీ ముస్లింలు అనే ఆలోచనతో కాంగ్రెస్ ముందుకెళ్లింది. దీన్ని మేం ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించం. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ ఏం చేసినా, ఏ నిర్ణయం తీసుకున్నా.. షార్ట్ టర్మ్ లక్ష్యాలతో, ఓటుబ్యాంకు రాజకీయాలు, అధికార దాహంతో తీసుకున్న నిర్ణయాలే తప్ప.. దేశం హితం కోసం, దేశ ప్రజల అభ్యున్నతి గురించి ఆలోచించలేదు. తెలంగాణ, కర్ణాటకల్లో రాష్ట్రాల్లో చేపట్టిన కులగణన కూడా హడావుడిగా.. ఏదో సాధించామని చెప్పుకునే ప్రయత్నం చేశారు తప్ప.. ఇందులో చిత్తశుద్ధి లేదు. ఇది కులగణన కాదు. ఇది కులాలకు సంబంధించిన సర్వే. కులగణన చేయాలంటే.. విధానపరమైన నిర్ణయాలు చాలా తీసుకోవాల్సి ఉంటుంది. 50% జనాభాను కూడా చేరుకోకుండా మొత్తం సర్వే పూర్తి చేశామని చెప్పడం హాస్యాస్పదం. శాస్త్రీయమైన పద్ధతిలో ఈ సర్వే జరగలేదు. బీసీల్లోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే.. నిష్పాక్షికమైన, సైంటిఫిక్ పద్ధతిలో కులగణన జరగాలనేదే మోదీ సర్కారు ఆలోచన. దీనికోసమే.. జనగణన వరకు వేచి చూశాం. జనగణన చేస్తున్నప్పుడే.. కులగణన సాధ్యమవుతుంది. ఈసారి నిర్మాణాత్మకంగా జనగణన చేపట్టడం అందులో భాగంగా కులగణన జరపాలనేదే మా ప్రభుత్వ స్పష్టమైన విధానం. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మోదీ గారు పదేళ్లలో కులగణన ఎందుకు చేయలేదు? అని ప్రశ్నించారు. 2010లో రేవంత్ ఏ పార్టీలో ఉన్నారో తెలియదు. అప్పుడే మేం కులగణనకు ఆమోదం తెలిపాము. ప్రతి పదేళ్లకోసారి, దశాబ్దపు మొదటి సంవత్సరంలో కులగణన జరుగుతుంది బీజేపీ అధికారంలోకి వచ్చాక తొలిసారి జనగణన జరుగుతున్నప్పుడు.. కులగణన కూడా జరుగుతుంది. ఎందుకు కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టలేదో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. నెహ్రూ, ఇందిర, రాజీవ్ గాంధీలు కులగణను వ్యతిరేకించారు. తూతూ మంత్రంగా.. తంతు లాగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం అనుకోవడం లేదు. వాస్తవాలకు అనుకూలంగా, శాస్త్రీయమైన పద్ధతిలో కులగణన ఉంటుంది. ఒకసారి పబ్లిష్ చేసి.. లోపాలుంటే.. మరో రెండ్రోజులు సమయం ఇచ్చి.. మీ ఇష్టం వచ్చినట్లు సర్వే చేశారు తప్ప.. ఇందులో శాస్త్రీయత లేదు.

ఈ విషయం రాహుల్ గాంధీకి అర్థం కాలేదు.

తెలంగాణలో ఉన్న రాంగ్ రోల్ మోడల్ మాకు అవసరం లేదు. మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లి.. సమగ్రంగా జనగణ చేస్తాం. కులగణన చేపట్టేందుకు 'సెన్సెస్ యాక్ట్ 1948'లో సవరణ తీసుకొచ్చి.. ఇందులో 'కులం' అనే పదాన్ని ఓ ప్యారామీటర్ గా చేర్చాలి. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో.. దీనికి సంబంధించిన సవరణ తీసుకొచ్చాకే.. జనగణనపై ముందుకెళ్తాం. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ అబద్ధాలు మాట్లాడుతున్నారు. తెలుగు ప్రజలు, దేశ ప్రజలు ఈ రెండు పార్టీలను నమ్మడం లేదు. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ ఏనాడూ బీసీలకు సంబంధించిన అంశాల్లో.. రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధితో పనిచేయలేదు. 42% బీసీ జనాభా ఉన్నప్పటికీ.. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను ఎందుకు ఇవ్వలేదు. కులగణను ఏనాడూ బీజేపీ వ్యతిరేకించలేదు. మూడు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఓడిపోవడం ఖాయం. 2026లో జనగణన మొదలయ్యే అవకాశం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టుబడే కులగణన ఉంటుంది. రేవంత్ సర్కారు చేసిన సర్వే.. బీసీ వ్యతిరేక సర్వే. బీసీ ముస్లింలని జోడించి చేసిన సర్వేను

## భారత్‌కు బిగ్ రిలీఫ్

**న్యూఢిల్లీ :** అమెరికా భారత్‌పై విధించిన 26శాతం సుంకాలు తగ్గనున్నాయా..? గుడ్ న్యూస్ రానుందా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇందుకు సంబంధించి రెండు దేశాల మధ్య త్వరలోనే డీల్ కూడా కుదిరే అవకాశాలు ఉన్నాయి. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఇదే హింట్ ఇచ్చారు. భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. వందరోజుల పాలన పూర్తైన సందర్భంగా వైట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఒప్పందాన్ని ప్రస్తావించారు ట్రంప్. భారత్‌తో టారిఫ్ చర్చలు జరుగుతున్నాయని.. ఇటీవల ప్రధాని మోదీ అమెరికాకు వచ్చిన సమయంలో సుంకాలపై ఒక ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించామని తెలిపారు. త్వరలోనే అది కార్యరూపం దాలుస్తుందని భావిస్తున్నా అంటూ ట్రంప్ పేర్కొన్నారు.భారత్‌తో డీల్‌పై అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య టారిఫ్ చర్చల్లో పురోగతి కనిపిస్తోందన్నారు. దీనిపై త్వరలో ఢిల్లీ ఒక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇండియా లాంటి సానుకూలమైన దేశాలతో చర్చలు జరపడం సులభమన్నారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. తమ దగ్గర ఒక వాణిజ్య ఒప్పందం ఉందని, కానీ దానికి ఆ దేశ ప్రధాని, పార్లమెంటు ఆమోదం తెలపాలన్నారు. అయితే, అది భారత్‌తోనే అయి ఉండొచ్చని తెలుస్తోంది.ఇటీవల ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌ల మోత మోగించారు. అనంతరం 90 రోజుల పాటు ఈ సుంకాల అమలుకు అమెరికా విరామం ప్రకటించింది. ట్రంప్ విధించిన సుంకాలపై .. చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సైతం దిగాయి. అయితే, భారత్ మాత్రం భిన్నంగా ఆలోచించి.. ప్రతి సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి సారించి.. సఫలీకృతమైంది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడ్డాయి. ఇరు దేశాల ప్రయోజనాలు.. పరిస్థితులకు అనుగుణంగా ఒప్పందం చేసుకునేలా దేశాధినేతలు అంగీకారం తెలిపారు.

## కులగణనలో దేశానికే ఆదర్శం..



**హైదరాబాద్:** జన గణనలో కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులగణన కోరుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. ఈ విషయంలో మొదటిగా ఆయనకు అభినందనలు చెప్పాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "కులగణనపై నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఈ విషయంలో దేశానికి మార్గదర్శకంగా నిలిచాం. దేశంలో అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయి. దీనిపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టాం. కులగణన విషయంలో కేంద్రమంత్రుల కమిటీ ఏర్పాటు చేయాలి. అందులో కేంద్రమంత్రులు, సీనియర్ అధికారులను నియమించాలి. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలి" అని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

## తెలుగులో జవాబులు..

## మార్కుల కేటాయింపుపై స్పష్టత ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

జస్టిస్ నామవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడమాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. "ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలి. మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలి" అని టీజీపీఎస్సీని ఆదేశించారు.

## కర్రెగుట్టలపై సాయుధ బలగాలు..

-మొదటిపేజీ తరువాయి

రోజులుగా సాయుధ బలగాలు కూంబింగ్ కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.

కర్రెగుట్టలలో 20వేల మంది సాయుధ బలగాలు అన్ని వైపుల నుంచి భారీగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో కర్రెగుట్టలో పై భాగంలో బేస్ క్యాంపు ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. ఈ క్యాంప్‌లో 10 వేల మంది సిబ్బంది భాగం అవుతారని సమాచారం. ఇప్పటికే ఈ క్యాంపు సమీపంలో భారీ సెల్ టవర్స్ నెలకొల్పారు. అలాగే.. బేస్ క్యాంపు వద్దకు డాగ్ స్క్వాడ్, మైన్ ప్రూఫ్ చేరుకోగా.. భారీగా ఆయుధాలలను తరలించారు. కర్రేగుట్టలోని దోబి కొండ నీలం సారాయి కొండలను పూర్తిగా సీఆర్‌పీఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అయితే ఈ పది రోజుల్లో మావోయిస్టుల జాడ లభ్యం కాకపోవడం గమనార్హం. ఒకవైపు కర్రెగుట్టని మావోయిస్టులు ఖాళీ చేసి సేఫ్ జోన్‌లోకి వెళ్లిపోయి ఉంటారని ఏజెన్సీలో ప్రచారం భారీ ఎత్తున జరుగుతోంది. మరోవైపు భద్రతా బలగాలు మాత్రం మావోయిస్టులు వదిలేసిన బంకర్లు, షెల్టర్ జోన్లను బలగాలు గుర్తించాయి. దీంతో భూగర్భంలో రహస్య స్థావరాలలో దాక్కుని ఉంటారని భావిస్తున్నాయి. అందుకు నిటారుగా ఉన్న కర్రెగుట్టలే కారణమని చెబుతున్నాయి. ఈ క్రమంలో.. మావోయిస్టులు స్థావరాల నుండి బయటకి వచ్చే వరకు వేచి చూడాలని భావిస్తున్నాయి.

## సమ్మర్ వెకేషన్‌లో స్టార్ హీరోలు

**హైదరాబాద్ :** టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు.. ప్రస్తుతం దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళితో సినిమా చేస్తున్నారు. గ్లోబల్ రేంజ్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ కొన్ని రోజులుగా జోరుగా సాగుతోంది. అయితే, సమ్మర్ వచ్చేయడంతో బ్రేక్ తీసుకునేందుకు మహేశ్ డిసైడ్ అయ్యారు. పెద్ది షూటింగ్ నుంచి మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ కూడా విరామం తీసుకున్నారట. ఎస్ఎస్ఎంబీ29 షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోనే సాగుతోంది. మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా మధ్య పాటను రాజమౌళి చిత్రీకరిస్తున్నారని షూటింగ్ అప్‌డేట్ బయటికి వచ్చింది. అయితే, ఈ షెడ్యూల్ నేటితోనే ఫినిష్ కానుందని సమాచారం. దీంతో నెలరోజుల పాటు బ్రేక్ తీసుకోనున్నారట మహేశ్ బాబు.నెల రోజుల సమ్మర్ బ్రేక్‌లో ఫ్యామిలీతో కలిసి మహేశ్ వెకేషన్‌కు వెళ్లే ఛాన్స్ ఉంది. విరామం తర్వాత మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటారు. ఈ చిత్రంలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ఓ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి ఇటీవలే ఓ క్రేజీ రూమర్ వచ్చింది. డ్రాగన్ల బ్యాక్‌డ్రాప్‌లో ఓ ఫైట్ సీన్‌ను డైరక్టర్ రాజమౌళి ప్లాన్ చేస్తున్నారనే ఊహాగానాలు వినిపించాయి.సుమారు రూ.1000కోట్ల భారీ బడ్జెట్‌తో ఎస్ఎస్ఎంబీ29 చిత్రం రూపొందనుందనే అంచనాలు ఉన్నాయి. ఆర్ఆర్ఆర్ చిత్రంతో గ్లోబల్ రేంజ్‌లో రాజమౌళి పాపులర్ అయ్యారు. దీంతో ఇంటర్నేషనల్ టార్గెట్‌గా ఈ అడ్వెంచర్ యాక్షన్ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి మైథలాజికల్ టచ్ కూడా ఉంటుందనే రూమర్ ఉంది. ఇటీవలే హిట్ 3 ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు హాజరైన రాజమౌళిని ఎస్ఎస్ఎంబీ29 అప్‌డేట్ కోసం సుమ అడిగితే.. ఆయన ఏమీ చెప్పలేదు.పెద్ది సినిమా షూటింగ్‌లో కొన్ని వారాలుగా ఫుల్ బిజీగా ఉన్నారు రామ్‌చరణ్. ఈ చిత్రానికి ఉప్పెన ఫేమ్ డైరెక్టర్ బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే వచ్చిన పెద్ది గ్లింప్స్ మోతమోగించింది. ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో కొన్ని రోజులుగా సాగుతోంది. అయితే, షూటింగ్ నుంచి చరణ్ ప్రస్తుతం బ్రేక్ తీసుకున్నారని తెలుస్తోంది.షూటింగ్ నుంచి రామ్‌చరణ్ మూడు వారాల విరామం తీసుకోనున్నారు. ఫ్యామిలీతో కలిసి లండన్ వెకేషన్‌కు వెళ్లనున్నారు. లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో రామ్‌చరణ్ మైనపు విగ్రహ ఆవిష్కరణ మే 9న జరగనుంది. ఈ కార్యక్రమానికి చరణ్ హాజరుకానున్నారు. అలాగే, లండన్‌లోనే వెకేషన్ ఎంజాయ్ చేయనున్నారు.పెద్ది చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, దివ్యేందు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమా బ్యానర్లు ప్రొడ్యూజ్ చేస్తున్నాయి. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది 2026 మార్చి 27న ఈ సినిమాను రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా రామ్‌చరణ్ రస్టిక్ మాస్ లుక్‌లో ఉన్నారు. ఈ మూవీ నుంచి వచ్చిన గ్లింప్స్ అదిరిపోయే రెస్పాన్స్ దక్కించుకుంది. చిత్రంపై హైప్‌ను మరింత

## సంపాదకీయం

# కులగణనతో బీజేపీ ఫ్యూచర్ ప్లాన్


బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుల ఆధారిత జనాభా గణనను ఆమోదించడం ద్వారా పెద్ద ట్రంప్ కార్డును వాడింది. కాంగ్రెస్ పార్టీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కుల గణనను నిరంతరం డిమాండ్ చేస్తూనే ఉన్నారు. దేశంలో కులగణన చేపట్టాలని బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన పొలిటికల్ అఫైర్స్ కేబినెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన సమాచారం ఇస్తూ, తదుపరి జనగణన సందర్భంగా కులగణన కూడా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.ఈ కేబినెట్ కమిటీలో మోదీతో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ఉన్నారు.కాంగ్రెస్ ఎప్పుడూ కులగణనను వ్యతిరేకిస్తుందని వైష్ణవ్ అన్నారు. 2010లో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కులగణన హామీ ఇచ్చారని, కానీ ఆ తర్వాత జరిగిందేమీ లేదని ఆయన అన్నారు.అదే సమయంలో బిహార్ రాజకీయాల్లో కాంగ్రెస్ మిత్రపక్షమైన ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ కూడా కుల గణనను డిమాండ్ చేస్తున్నారు. కానీ, మోదీ ప్రభుత్వం కుల గణనను ప్రకటించడం ద్వారా కాంగ్రెస్, ఖీఎఆ నుండి ఈ అంశాన్ని లాక్కున్నట్లు అయింది. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలు కుల గణనకు సంబంధించి తమ వ్యూహాన్ని పునఃపరిశీలించవలసి ఉంటుంది.గత కొన్ని సంవత్సరాలుగా, రాహుల్ గాంధీ, ప్రతిపక్ష పార్టీలు కుల గణన డిమాండ్ కోసం కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తున్నాయి. రాహుల్ గాంధీ తన ప్రసంగాలలో, ప్రచారాలలో చాలాసార్లు తన ప్రభుత్వం ఏర్పడితే కుల గణన నిర్వహిస్తామని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తి వేస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం కులగణన చేస్తామని ప్రకటించడంతో ప్రతిపక్షాల వ్యూహాన్ని దెబ్బ కొట్టినట్లు అయింది. ఈ నిర్ణయం బీజేపీకి బీహార్ ఎన్నికలకు ముందు రాజకీయంగా చాలా కీలకంగా మారనుంది. దీని కారణంగా, ఒక ప్రధాన ఎన్నికల అంశం కాంగ్రెస్, ప్రతిపక్షాల చేతుల్లోంచి జారిపోయినట్లే.బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధాని మోదీ కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు కుల గణనను వ్యతిరేకించాయని బీజేపీ ఆరోపిస్తోంది. స్వాతంత్ర్యం తర్వాత జరిగిన అన్ని జనాభా లెక్కల్లో కులాలను లెక్కించలేదని అన్నారు. కులాల సరైన జనాభా గణన నిర్వహించాలనే ఉద్దేశ్యాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ చూపించలేదని, 2010లో అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ లోక్‌సభలో కుల గణనను కేబినెట్‌లో పరిశీలిస్తామని చెప్పారని, అయితే దీని తర్వాత ఒక కేబినెట్ గ్రూప్ మాత్రమే ఏర్పడిందని, ఆ కమిటీ సిఫార్సులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కుల డేటాను సేకరించడానికి బదులుగా సామాజిక–ఆర్థిక సర్వే మాత్రమే నిర్వహించిందని బీజేపీ ఆరోపించింది. కుల గణనను కాంగ్రెస్ రాజకీయ ఆయుధంగా మాత్రమే ఉపయోగిస్తున్నాయని బీజేపీ చెబుతోంది.కుల గణనలో దేశ పౌరుల కులం ఆధారంగా డేటాను సేకరిస్తారు. దీని వలన ఏ కులం, ఏ వర్గాల జనాభా ఇంకా సామాజిక ప్రయోజనాలను పొందలేదో తెలుస్తుంది. ఈ జనాభా గణనను మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. అయితే ఇప్పటివరకు సామాజిక–ఆర్థిక జనాభా గణన మాత్రమే నిర్వహించారు.కేబినెట్ నిర్ణయాన్ని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్వాగతించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో పోస్ట్ చేసింది."మేం కొంతకాలంగా కులగణన గురించి చెబుతూనే ఉన్నాం. మోదీ ప్రభుత్వం గతంలో దీనిని వ్యతిరేకించింది, ఏవేవో కారణాలు చూపింది. ఇప్పుడు, వాళ్లు అకస్మాత్తుగా ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నారు.ఈ నిర్ణయాన్ని మేం స్వాగతిస్తున్నాం. కానీ, దీని అమలుకి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను డిమాండ్ చేస్తున్నాం" అని అందులో రాశారు.కులగణనకు తెలంగాణ రాష్ట్రం ఒక నమూనాగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.ఈసారి జరగనున్న జనగణన సందర్భంగా కులగణన కూడా చేపట్టాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర కేబినెట్ చారిత్రక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు."జనగణనతో పాటే కులగణన చేపట్టడం మరింత పారదర్శకతను తీసుకొస్తుంది. రాజకీయ అవకతవకలకు అవకాశం లేకుండా చేస్తుంది" అని ఆయన ఎక్స్‌లో రాశారు.కులగణన నిర్ణయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్‌లో స్పందించారు."నేడు, తెలంగాణ ఏం చేస్తుందో, దేశం దానిని రేపు అనుసరిస్తుందని నిరూపించాం" అని ఆయన రాశారు."రాహుల్ గాంధీ దిశానిర్దేశంలో, భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని డిమాండ్ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. దానికి అనుగుణంగానే రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే నిర్వహించాం. రాష్ట్ర జనాభాలో 56.32 శాతం మంది వెనకబడిన కులాలకు చెందిన వారని తేలింది.తెలంగాణ శాసనసభలో సమర్పించిన నివేదిక ఆధారంగా విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తీర్మానించి, ప్రతిపాదనలు కూడా చేశాం."అహ్మదాబాద్‌లో ఏప్రిల్ 9న జరిగిన ఏఐసీసీ సమావేశంలో చేసిన తీర్మానం కాపీని జైరాం రమేశ్ పోస్ట్ చేస్తూ, "అహ్మదాబాద్‌లో ఏప్రిల్ 9 నాటి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయంపై తీర్మానం చేసి,

# పదునైన వ్యూహంతో...



ప్రతీకారం దిశగా ఒక్కో అడుగే పడుతోంది. పహల్గాం సమీపంలో వారం రోజుల క్రితం 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదుల వేటకు రంగం సిద్ధమవుతోంది. దాడి ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా జరగాలో నిర్ణయం తీసుకునే స్వేచ్ఛను త్రివిధ దళాధిపతులకు ఇస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం తీసుకున్న నిర్ణయం అసాధారణమైనది. దాంతోపాటు జాతీయ భద్రతా సలహా బోర్డు(ఎన్ఎస్ఏబీ)ను బుధవారం పునర్వ్యవస్థీకరించటం కూడా కీలక పరిణామం. 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషి సారథ్యంలో ఏర్పాటైన ఈ బోర్డు జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌కు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేస్తుందంటు న్నారు. పదునైన వ్యూహం, పక్కా ప్రణాళిక, మెరికల్లాంటి దళాలను కీలక ప్రాంతాల్లో మోహరించటం వగైరాలన్నీ ఇలాంటి సమయాల్లో అత్యంత అవసరం. ఇప్పటికే పహల్గాం మారణకాండను తక్కువ చేసి చూపటానికి పాకిస్తాన్ చేయాల్సిందంతా చేస్తోంది. దాదాపు 45 యేళ్లుగా దాని వ్యూహం ఇదే. ఒకపక్క ఎల్ఓసీలో వరసగా కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ, సరిహద్దుల్లో నిఘా రాడార్లు, యుద్ధ సామగ్రి తరలిస్తూ మరోపక్క అమెరికా తదితర దేశాలముందు తన అమాయ కత్వాన్ని చాటుకోవటానికి ప్రయత్నిస్తోంది. మారణకాండ గురించి 'నమ్మదగ్గ సమాచారం' ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పటం ఇప్పటి షెహబాజ్ సర్కార్‌కి మాత్రమే కాదు... కుట్రపూరితంగానో, ఎన్నికల మాటున సైన్యం ప్రాపకంతోనో అధికారాన్ని చేజిక్కించుకుంటూ వస్తున్న పాక్ అధినేతలందరికీ అలవాటైన విద్య. దీనికి ఎక్కడో అక్కడ అడ్డుకట్ట పడటం తప్పనిసరి. అందుకే ప్రభుత్వ తాజా నిర్ణయం అన్నివిధాలా ఆహ్వానించదగ్గది. మన సహనాన్ని చేతగానితనంగా, మన సుహృద్భావాన్ని అశక్తతగా భావించటం పాకిస్తాన్‌కు అలవాటైంది. మొన్న జరిగిన మారణకాండ అనంతరం దేశవ్యాప్తంగా ప్రజలందరూ ప్రతీకారేచ్ఛతో రగులుతున్నారు. కేవలం దాన్ని సంతృప్తిపరచటమే అంతిమ లక్ష్యం కారాదు. తాజా దాడిలో పాకి స్తాన్ సైన్యంలో పారా కమాండోగా పనిచేసిన హాషీం మూసా అనే ఉగ్రవాది పాల్గొన టాన్నిబట్టి చూస్తే ఐఎస్ఐ పాత్రవుందని అర్థమవుతోం ది. ఇలాంటివి నివారించాలంటే సరిహద్దుల్లో పటిష్టమైన నిఘా వుండాలి. దాంతోపాటు వేర్వేరు సమయాల్లో జరిగిన దాడుల స్వభావాన్ని అధ్యయనం చేయాలి. నిరుడు అక్టోబర్‌లో మధ్య కశ్మీర్‌లో ఏడుగురు కార్మికులను పొట్టనబెట్టుకున్నది మొదలు మొన్నటి పహల్గాం మారణకాండ వరకూ జరిగిన నాలుగు ఉదంతాల్లో కీలకపాత్ర పోషించింది మూసాయే అంటున్నారు. అదే నిజమైతే మన నిఘా వ్యవస్థ సక్రమంగా లేదని భావించాలి. మొన్న విపక్షాలతో జరిగిన సమావేశంలో కూడా కేంద్ర ప్రభుత్వం నిఘా వైఫల్యం ఉన్నదని అంగీకరించింది. కనుక పాకిస్తాన్ ప్రాపకంతో చెలరేగుతున్న ఉగ్రవాదులను గురిచూసి కొట్టటానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్టే మన నిఘా వ్యవస్థను కూడా మరింత పటిష్టం చేయాలి. అన్నిటికన్నా మన నేతలు మాటలూ, చేతలూ అదుపులో పెట్టుకోవటం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరం. రెండు పక్షాలు పరస్పరం తలపడుతున్నప్పుడు ఎవరి బలం ఎక్కువన్న దాన్నిబట్టి ఫలితం ఆధారపడి వుండదు. ఎవరు కలిసికట్టుగా ఉన్నారో, ఎవరు మెరుగైన వ్యూహం పన్ను తున్నారో, ఎవరి ఎత్తుగడలు సరైనవో వారినే విజయం వరిస్తుంది. జరిగిన భద్రతాలోపాలకు బాధ్యులెవరో నిర్ణయించాలని అనటం, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరటం వరకూ ఎవరికీ అభ్యంతరం ఉండదు. నిర్మాణాత్మకమైన విమర్శలూ ఆహ్వానించదగ్గవే. కానీ ప్రధాని చిత్రాన్ని ఒక పార్టీ తప్పుడుగా చిత్రిస్తే, మరొకరు దానికి జవాబుగా విపక్షనేత వెన్నుపోటుకు సిద్ధంగా వున్నట్టు మరో చిత్రాన్ని సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాంగ్రెస్ నేతల్ని పాకిస్తాన్ పొమ్మంటూ ఉచిత సలహా ఇచ్చారు. 26 మంది అమాయకుల ఉసురు తీసిన ఉగ్రవాదులను ఏరిపారేయటానికి ఏం చేయాలన్న అంశంలో మన భద్రతా వ్యవస్థ తలమునకలై వుంది. ఈ పరిస్థితుల్లో ఐక్యతను చాటి ఆదర్శంగా వుండాల్సిన నాయకులు దిగజారుడు పోస్టులతో అధ్వాన్నంగా ప్రవర్తిస్తున్నారు. ఇదంతా దేశభక్తి అనే భ్రమలో వీరు కాలక్షేపం చేస్తున్నారు. వీరిని చూసి అనుచరగణాలు మరింత రెచ్చిపోతున్నాయి. మతం పేరిట, ప్రాంతం పేరిట విద్వేషాలు రెచ్చగొడుతున్నాయి. ఫలితంగా వేర్వేరు ప్రాంతాల్లోని కశ్మీరీ చిరువ్యాపారుల పైనా, విద్యార్థుల పైనా దాడులు జరుగుతున్నాయి. ఇదంతా మనపై మనమే యుద్ధం చేసుకోవటం. శత్రువుపై సమష్టిగా పోరాడాల్సిన సమయంలో బాధ్యత మరిచి అంతర్గత కలహాలకు దారితీసేలా ప్రవర్తించటం, పైస్థాయి నేతల ప్రాపకానికి వెంపర్లాడటం అత్యంత హీనం. పాపం. సక్రమంగా మాట్లాడటంరాని నేతలు

# నీళ్ల నిలుపుదల ఎంత సాధ్యం?



కశ్మీర్‌లోని పహెల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత మత ఉగ్రవాదులు 27 మంది అమాయక పర్యాటకులను కాల్చి చంపడంపై మన దేశం తీవ్రంగా స్పందించింది. మత ఉగ్రవాదులు జరిపిన దారుణ మారణహోమంపై దేశమంతా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. అరువై ఏండ్ల కిందట కుదుర్చుకున్న సింధు నదీజలాల పంపిణీ ఒప్పందాన్ని నిలిపి వేయాలని నరేంద్ర మోదీ నాయ క త్వంలోని భారత ప్రభుత్వం నిర్ణయించడం పాక్‌లో కలకలం రేపిం ది. ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో 1960వ దశకం ఆరంభంలో సింధు నదీజలాల పంపిణీ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం పశ్చిమ వాహినులైన సింధు, జీలం, చీనాబ్ నదుల జలాలను పాకిస్థాన్‌కు, తూర్పు దిశగా ప్రవహించే రావి, బియాస్, సట్లెజ్ నదీజలాలను భారత్‌కు ప్రత్యేకించారు.

గత అరువై ఏండ్ల కాలంలో భారత్, పాకిస్థాన్ మధ్య 1965, 1971 కార్గిల్ వంటి ఎన్నో యుద్ధాలు జరిగినా, ముంబై తాజ్ హోటల్‌పై ఉగ్రవాదులు దారుణ మారణహోమం జరిపి ఎందరో అమాయకులను కాల్చి చంపినా, పాక్ గూఢచారి సంస్థలతో లష్కరే తోయిబా వంటి మతోన్మాద ఉగ్రవాదులు తెగబడి ఎన్నో హిం సా త్మక విధ్వంసక దాడులు జరిపినా, సింధు జలాల ఒప్పందం చెక్కు చెదరలేదు. అయితే పాక్ ప్రేరణతో పహెల్గాంలో ఉగ్రవాదులు జరి పిన మారణకాండతో దేశమంతా ఆగ్రహావేశాలు పెల్లుబుకు తున్నా యి. అందుకే ఉగ్రవాద హింసాకాండపై దృఢమైన వైఖరిని భారత ప్రభుత్వం వ్యక్తం చేసింది. కొత్త ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాల య సిబ్బందిని సగానికి సగం తగ్గించింది. సైనిక సలహాదారులను, భారత్‌లో ఉన్న పాక్ పౌరులను వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదే శించింది. సరిహద్దుల్లో భారత సైన్యాన్ని సర్వ సన్నద్ధంగా ఉంచింది. దేశంలోని కీలక ప్రాంతాల్లో నిఘా పెంచింది. సింధు పరీవాహక ప్రాంతం నుంచి లభించే జలాలు పాక్ 'జీవ నాడి' వంటివి. అందుకే తీవ్రవాదం పెరిగిపోతున్న పాక్‌ను కట్టడి చేసేందుకు పాక్ ఆర్థిక మూలాలను దెబ్బతీసే వ్యూహాన్ని అమలు చేసి గుణపాఠం నేర్పాలని ప్రయత్నిస్తున్నది. పాకిస్థాన్ నీటి అవసరాల్లో 76 శాతం సింధు, బియాస్, సట్లెజ్ జలాల ద్వారానే తీరుతున్నాయి. 80 శాతం భూములకు ఈ నదులు జీవ జలాలను అందిస్తున్నాయి. పాక్‌లో 90 శాతం ఆహారోత్పత్తి సింధు నదీజలాల ద్వారానే జరుగుతున్నది. కేవలం 244 మి.మీ. వార్షిక వర్షపాతం గల పాకిస్థాన్‌కు సింధు నదీజలాల ద్వారానే తాగునీరు లభిస్తున్నది. పాకిస్థాన్‌లో దాదాపు 40 శాతం శ్రామికులకు ఈ నదీజలాల ద్వారానే ఉపాధి లభిస్తున్నది. పాక్ జాతీయోత్పత్తి జీడీపీలో 24 శాతం సింధు నదీజలాల ఆధారంగా జరిగే ఉత్పత్తి ద్వారానే వస్తున్నది. టర్బేలా, మంగళ వంటి భారీ జలాశయాలు సింధు జలాల ద్వారా నిండుతున్నాయి. సింధు నది కాలువల వ్యవస్థ పాక్‌కు అత్యంత కీలకం. నీటి కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం అధిక నీరు అవసరమయ్యే వరి, గోధుమ వంటి ఆహార పంటలు, పత్తి వంటి వాణిజ్య పంటల సాగువల్ల తరచూ నీటి కొరత ఏర్పడుతున్నది. తీవ్ర నీటి కొరత గల దేశాల్లో పాక్‌ది మూడవ స్థానం అని ఆ సర్వేలో తేలింది. వాతావరణ మార్పుల వల్ల హిమ ఖండాలు కరిగి తొలుత నీటి లభ్యత పెరిగినా తదుపరి కొరత తప్పదు. ఈ పరిస్థితుల్లో సింధు నదీజలాల ఒప్పందాన్ని నిలిపివేయడం వల్ల పాక్‌కు 70 శాతం నీటి సరఫరా తగ్గి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతాయని నిపుణుల అంచనా. పంజాబ్, సింధు వంటి సస్య శ్యామల రాష్ట్రాలు మరు భూములుగా మారవచ్చు. సింధు నదీ పంట కాలువలకు నీటి సరఫరా నిలిచిపోతే పాక్‌లో ఆహారోత్పత్తి పడిపోయి ధరలు, దారిద్ర్యం పెరిగి ఆకలితో అలమటించే దుస్థితి ఏర్పడవచ్చు. పాక్ జనాభాలో 80 శాతం గ్రామీణ ప్రజలు. వారి జీవనోపాధి వ్యవసాయమే. సింధు జలాలు నిలిపివేస్తే వారు ఉపాధి కోసం లాహోర్, కరాచి, పెషావర్, రావల్పిండి వంటి పట్టణాలకు వలస పోవలసి ఉంటుంది. ఇప్పటికే నీరు, విద్యుత్తు, రహదారులు ఇలా కొరతతో సతమతమవుతున్న ఆ నగరాల ప్రజావసరాలు మరింత దుర్భరంగా మారవచ్చు. సింధు నదీజలాల ద్వారా జరిగే 30 శాతం జలవిద్యుత్తు ఉత్పత్తి బాగా పడిపోయి పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు మూసివేస్తే నిరుద్యోగం మరింత పెరిగే అవకాశమున్నది. ఒక్కసారిగా సింధు జలాలను ఆపివేస్తే ఆ నీటి నిల్వకు అనువైన జలాశయాలు భారత్‌లో లేవు. వానకాలంలో అదనంగా వచ్చే నీటిని నిల్వ చేయడం కష్టం. పడమటి దిశగా వెళ్లే జలాలను ఇతర ప్రాంతాలకు మళ్లించాలంటే ఇంజినీరింగ్ నైపుణ్యాలే గాక సమయం అవసరం. భాక్రానంగల్ తదితర డ్యాంలు తూర్పు దిశగా పారే నీటి నిల్వకే సరిపోతాయి. పల్లపు ప్రాంతాలు ముఖ్యంగా కశ్మీర్‌లో ఎక్కువ భాగం ముంపునకు గురవుతాయి. పాక్‌లో కూడా అత్యవసర పరిస్థితి రావచ్చు.

రక్తపుటేరులు, నీరు ఏకకాలంలో ప్రవహించే వీల్లేదని ప్రధాని మోదీ పాక్ నేతలకు గట్టి హెచ్చరిక చేసినా ఫలితం లేకపోయింది. అందుకే సింధు జలాల నిలుపుదల ముందుకు తెచ్చారు. ఉగ్రవాదాన్ని నిరోధిం చకపోతే సింధు జలాలను ఇతర ప్రాంతాలకు మళ్లిస్తామని కేంద్ర మం త్రి నితిన్ గడ్కరీ కూడా హెచ్చ రించారు. ఇదే జరిగితే పాక్ పొరుగు దేశంగా ఉన్న చైనా సింధు నదికి ఎగువన డ్యామ్‌లు నిర్మించి భారత్‌ను కట్టడిచేసేందుకు ప్రయత్నించవ చ్చు. సింధు జలాలను నిరోధిస్తే పాక్‌కు భారీగా నీటి కొరత ఏర్ప డవచ్చు. పాకిస్థాన్ ఇప్పటికైనా మత చాందసవాదులను పైకి ఎగ దోసి, మత మారణకాండను ప్రేరే పించే దుశ్చర్యలకు స్వస్తి చెప్పి వాస్తవ దృష్టితో వ్యవహరించి ప్రజలకు అన్నవస్త్రాలు అందించి,

## కెనడాలో లిబరల్స్‌కు పట్టం

అనుకున్నట్టే అయింది. సోమవారం కెనడాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో లిబరల్ పార్టీ మరోసారి విజయకేతనం ఎగరేయబోతున్నదని ఫలితాల సరళి తెలియజెబుతోంది. 343 స్థానాలున్న పార్లమెంటులో ఆ పార్టీకి పూర్తి స్థాయి మెజారిటీ వస్తుందా, లేక వేరే పార్టీల ఆసరా కావాల్సివస్తుందా అన్నది మరికొన్ని గంటల్లో తేలిపోతుంది. గత మూడేళ్లుగా అధికార లిబరల్ పార్టీ అసంతృప్తిని మూట గట్టుకుంది. ఈసారి దాని ఓటమి ఖాయమని అన్ని సర్వేలూ జోస్యం చెప్పాయి. మొన్న జనవరిలో సైతం కన్సర్వేటివ్‌ల కన్నా లిబరల్స్ 20 పాయింట్లు వెనకబడివున్నారు. ఈ దశలో అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు కావటం, ఆయన మతిమాలిన ప్రకటనలు, ఎడాపెడా సుంకాల విధింపు లిబరల్ పార్టీకి వరంలా మారాయి. ఇతరేతర సమస్యలవీ మాయమై కెనడాను అమెరికా కబళిస్తుందన్న భయాందోళనలు ఆవహించి కన్సర్వేటివ్ పార్టీని కాదని జనం ఎప్పటిలా లిబరల్ పార్టీవైపే మొగ్గు చూపారు. ప్రధాని పదవి నుంచి జస్టిన్ ట్రూడో తప్పుకోవటం కూడా లిబరల్స్‌కు కలిసొచ్చింది. ఆయన స్థానంలో గత నెల మొదట్లో ప్రధానిగా వచ్చిన మార్క్ కార్నీ చకచకా చక్రం తిప్పారు. ట్రంప్‌తో సాన్నిహిత్యమున్న కన్సర్వేటివ్ పార్టీ వస్తే దేశాన్ని అమెరికా పాదాక్రాంతం చేయటం ఖాయమన్న ప్రచారం పనికొచ్చింది. కన్సర్వేటివ్ పార్టీ జాతకం తలకిందులైంది. ప్రపంచ సంపన్న రాజ్యాల్లో ఒకటిగా, అమెరికా సన్నిహిత మిత్ర దేశంగా, వాణిజ్య భాగస్వా మిగా దశాబ్దాలపాటు వెలుగులీనిన కెనడా కొన్నాళ్లుగా కష్టాల్లో కూరుకుపోయింది. అయిదేళ్ల నాడు విరుచుకుపడిన కోవిడ్ వల్ల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. జీవనవ్యయం అపారంగా పెరిగింది. నిరుద్యోగం తారస్థాయికి చేరింది. ఇళ్ల ధరలు ఆకాశాన్నంటాయి. నగరాల్లో అద్దెలు విపరీతంగా పెరగటంతో శివారు ప్రాంతాలకు జనం తరలిపోయారు.

# వైభవంగా బీరప్ప ఉత్సవాలు..!





– తొమ్మిది రోజుల పాటు కొనసాగిన వేడుకలు

– నేటితో జూలపల్లిలో ముగిసిన బీరప్ప పండుగ

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గత తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న బీరప్ప ఉత్సవ వేడుకలు గురువారం ఎట్టి ముల్లల కార్యక్రమంతో ముగిసింది. ఈ తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజు ఓ సరికొత్త కార్యక్రమంతో ఈ బీరప్ప పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా గొల్ల కురుమలు బీర్ల పూజారులతో నిర్వహించడం జరిగింది. గత నెల 23 న స్థానిక బీరప్ప ఆలయంలో పాలు, నెయ్యి కార్యక్రమంతో ప్రారంభించినారు. అదే రోజు ఆ గ్రామంలోని అన్ని దేవాలయాల్లో దేవతా మూర్తులకు జాలాభిషేకం నిర్వహించారు. ఆ తదుపరి పోచమ్మ బోనాలు, శివ లింగాలు గొల్ల కురుమలు దాయటం, వాటిని బీర్ల పూజారులు వెలికితీసే కార్యక్రమంలో భాగంగా బీర్ల పూజారులు డోలు వాయిద్యాల నడుమ వీరగోలలతో కటార్ (కత్తి) లతో చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదే రోజు ఈ వేడుకల్లో గంగ బోనం, ఎదురు బోనాలాతో గొల్ల కురుమల జన సందోహం మధ్య ఈ వేడుక మరింత ఆకర్షనీయంగా సాగింది. అనంతరం గొల్ల కురుమ ఆడపడుచులు సుంకు బియ్యం కార్యక్రమంతో పాటు బీర్ల పూజారులు పలు వేషాదారణాలతో బీరప్ప కథ నిర్వహించారు. అలాగే గొల్ల కురుమల ఇండ్లలో పోసిన బీరప్ప బోనాల నడుమ గొర్రెపిల్లను బీర్ల పూజారుల విన్యాసాల మధ్య గావు పట్టే కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. బీరప్ప గుడి వద్ద గల గొర్ల మంద వద్ద గొర్రె పిల్ల గావు కార్యక్రమం, నాగేల్లి బోనాలు, నాగేల్లి పట్నాలు, బీరప్ప వేషంతో పాటు అక్క మహంకాళి, భార్య కామారతి వేషాధారణాల్లో బీర్ల పూజారులకు బీరప్ప గుడి వద్ద ఒడి గొల్ల కురుమల ఆడపడుచులు ఒడి బియ్యం నింపే కార్యక్రమంతో పాటు బీరప్ప కథ వీక్షించేందుకు వందల సంఖ్యలో గొల్ల కురుమల కులబాంధావులతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చివరి గట్టంగా బీరప్ప ఆలయం వద్ద బీర్ల పూజారుల వివిధ వేషాధారణాల మధ్య ఎట్టి ముల్లల కార్యక్రమంతో బీరప్ప ఉత్సవ వేడుక ముగిసింది.


# కల్వకుర్తిలో ఘనంగా మేడే వేడుకలు





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని కల్వకుర్తి లోని వివిధ గ్రామాలలో మరియు పట్టణలలో హమాలి కార్మికులు సిపిఐ,సిపిఎం, ఏఐటియుసి, సిఐటియు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గ్రామాలలో నాయకులు మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీజే పాటలతో నృత్యాలు చేస్తూ, ర్యాలీలు చేపడుతూ, మేడే కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో, వివిధ సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో వనపర్తి లో ఘనంగా మేడే ఉత్సవాలు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా కేంద్రంలో సిపిఐ ఏఐటియుసీ ఆధ్వర్యంలో ఏడు కేంద్రాలలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. సిపిఐ ఆఫీస్ వద్ద జిల్లా కార్యదర్శి విజయరాములు, ఎం సి హెచ్ వద్ద అధ్యక్షుడు శ్రీనివాసులు మెడికల్ కాలేజీ వద్ద ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి ఫుట్ స్నేహ ఫుట్ పాత్ సెంటర్ వద్ద ఏఐటీయూసీ నాయకులు శాంతన్న, కర్రెమ్మ గుడి వద్ద సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రకుర్మయ్య, శ్రీనివాసపురం రోడ్డు లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వి నాదం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద యూనియన్ అధ్యక్షుడు గంధం శీను, మెడికల్ కాలేజ్ వద్ద ప్రిన్సిపల్ కిరణ్మయి ఎం సి హెచ్ దగ్గర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పతాకాలను ఆవిష్కరించారు. కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి పోరాటాలతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పని దినం 8 గంటలకు 12 గంటలకు పెంచిందన్నారు. సంగం పెట్టుకునే హక్కు సమ్మె హక్కు హరించిందన్నారు. కష్టజీవుల శ్రమను దోచి సంపన్నులకు పెడుతోందన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించి నిర్వీర్యం చేసిందన్నారు. వాటికి పునరుద్ధరించే దాకా పోరాడాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, చిన్న కురుమన్న,గంధం శీను, పృథ్వి నాదం, వరుణ్, జయమ్మ, శిరీష, జ్యోతి, బాలరాజు, వెంకటమ్మ, రమణ,రాంబాబు,పల్లె స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తికి ఈ ఎస్ ఐ ఆస్పత్రి

కార్మికులను కడుపులో పెట్టి చూసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం


వనపర్తి మున్సిపల్ కార్మికులను సన్మానించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు త్వరలోనే వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ ఎస్ ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మే డే కార్మిక దినోత్సవ సందర్భంగా గురువారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మున్సిపల్ కార్మికులను శాలువల తో సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో లక్షలాదిమందికి నిరంతరాయంగా సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు సిబ్బంది కొరత తీర్చేందుకు కొత్త నియమకాలను చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు మున్సిపల్ చట్టం ప్రకారం కార్మికులకు అందించే ప్రతి బెనిఫిట్ ను అందేలా చూస్తామని ఎమ్మెల్యే సూచించారు అనంతరం వనపర్తి పట్టణం బసవన్నగడ్డ లో లైట్ మోటార్ వెహికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మిక దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఆటో యూనియన్, ట్రాక్టర్స్ యూనియన్, కార్మికులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో కమిషనర్, కార్యాలయ సిబ్బంది, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణాద్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు, లైట్ మరియు హెవీ వెహికల్స్ సంఘం అధ్యక్షులు అయూబ్ ఖాన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలలో ఎమ్మెల్యే

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు వనపర్తి మండలం దత్తయపల్లి గ్రామ పెద్దతండా కు చెందిన రూపుసింగ్ కుమారుడి వివాహనికి హాజరై వదు వరులను ఆశీర్వదించారు సవాయిగూడెం గ్రామానికి చెందిన శ్రీనివాసులు కుమారుడి వివాహానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. జామ్లా తండాకు చెందిన రాంచెందర్ కుమారుడి వివాహానికి హాజరైన మ్మెల్యే వదూవరులను ఆశీర్వదించారు వనపర్తిపట్టణం ఆర్ జి గార్డెన్ లో నిర్వహించిన బాలస్వామి కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు పద్మావతి శ్రీనివాస కల్యాణ మండపం లో నిర్వహించిన పూలెందర్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చెందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో తెలంగాణ విద్యుత్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెల్దండ సెక్షన్ నాయకులు బంగారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెల్దండ మండల కేంద్రంలో యూనియన్ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా ముఖ్యఅతిథిగా పాల్గొని 1104 యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1104 యూనియన్ అతిపెద్ద యూనియన్ గా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ నాయక్, డివిజన్ అధ్యక్షుడు విజయభాస్కర్, సబ్ డివిజన్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, వెల్దండ సెక్షన్ కార్మికులు విక్రమ్ రెడ్డి, కృష్ణయ్య, యాదయ్య,,శ్రీను, సాంబశివుడు లస్కర్, మాధవులు, లక్ష్మణ్, వెంకటపతి, రవీందర్ సాంబశివుడు, మల్లేష్ యాదగిరి నాగేష్, కృష్ణారెడ్డి, కృష్ణయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించిన అక్షిత కి సన్మానం

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం తలకొండపల్లి గ్రామానికి చెందిన కటికల అక్షిత తండ్రి పాండు నిన్న వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 551 మార్కులతో మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆడ బిడ్డను తలకొండపల్లి లోని వారి ఇంటికి వెళ్లి సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ఈ కార్యక్రమంలో,సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్,

## విద్యార్థికి అభినందనలు

మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన జిల్లా జడ్పి మాజీ కో ఆప్షన్ సభ్యులు ముజుబూర్ కూతురు మునావర్ సుల్తానా తండ్రి హైమత్ నిన్న వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 579 మార్కులతో మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మైనార్టీ ఆడ బిడ్డను వెల్జాల్ లోని వారి ఇంటికి వెళ్లి సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్....

## రాజీవ్ యువ వికాసము ఇంటర్వ్యూ తేదీలు

మండల అభివృద్ధి ప్రాదేశిక కమిటీ సభ్యులు వెంకట్ రాములు



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ క్రింది తేదీలలో ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలో జరుగుతాయని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఇంటర్వ్యూలో పాల్గొనాలని మండల అభివృద్ధి కమిటీ ప్రాదేశిక సభ్యులు వెంకట్ రాములు తెలిపారు.తేదీ 06/05/2025 న యుకో బ్యాంక్ మాదారం లబ్ధిదారులకు, తేదీ 07/05/2025 ఎస్ బి ఐ,ఆంధ్ర బ్యాంక్ కల్వకుర్తి వారికి, తేదీ 08/05/2025 యు బి ఐ రఘుపతి పేట లబ్ధిదారులకు రఘుపతి పేట బ్యాంకు, తేదీ 09/05/2025 టిజి కల్వకుర్తి లబ్ధిదారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఇంటర్వ్యూలు నిర్వహించ బడును కావున ఇట్టి విషయాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు గమనించి మీ గ్రామ పంచాయతీలలో నోటీసుల ద్వారా తెలుపగలరు అని మండల అభివృద్ధి ప్రాదేశిక సభ్యులు వెంకట్ రాములు తెలిపారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్ట్ లను వేగవంతంగా పూర్తి చేస్తాం




### రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు జూపల్లి కృష్ణారావు ఎంపి మల్లు రవి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నాగర్ కర్నూల్ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ లో ప్రధాన బాగమైన నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ పంప్ హౌస్, ప్యాకేజీ 2 ఓపెన్ కెనాల్స్, హాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లిఫ్ట్ -1, వనపర్తి జిల్లా రేవల్లి మండలం ఎదుల రిజర్వాయర్, స్టేజ్ 2, కోడేరు మండలం తీగలపల్లి గ్రామంలో పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టు పంప్ హౌస్, సొరంగం, కాల్వ నిర్మాణ పనులను మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అధికారులు పనుల ప్రగతిని మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ వేగవంతం చేయడానికి, సమస్యల పరిష్కారం, అవాంతరాలను తొలగించడానికి తాము ప్రాజెక్ట్ లను సందర్శించినట్లు చెప్పారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ లను పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, పదేళ్లుగా ఈ ప్రాజెక్ట్ ల పనులు ముందుకు సాగలేదన్నారు. ఈ నాలుగు ప్రాజెక్టులన్నింటినీ సంపూర్ణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2026 మార్చి 31 వరకు అన్ని విధాలుగా 100% పనులను పూర్తి చేయడానికి ఆ దిశగా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ లో భాగంగా నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివేన రిజర్వాయర్లలో 50 టీఎంసీల నీటిని నింపడానికి ఆరు నెలల సమయం పెట్టుకొని, ఏం ఏం పనులు చేయాలో, అదేవిధంగా ఉద్దండాపూర్ రిజర్వాయర్ నింపడానికి 2026 మార్చి వరకు నిర్దిష్ట గడువును నిర్దేశించుకుని ప్రణాళికబద్ధంగా పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మొదటి లిఫ్టులో నిరుపయోగంగా ఉన్న రెండు మోటార్లను రెండు మూడు నెలల్లో మరమ్మతులు పూర్తి చేసి వినియోగం లోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ బాదవత్ సంతోష్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

# మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

- మీడియా మిత్రులు అందరూ సమిష్టిగా ఉండాలి
- ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం మీడియా
- పాత్రికేయుల సమస్యల పరిష్కారం కొరకు కృషి
- ప్రజల సమస్యలను పాలకులకు ప్రభుత్వం దృష్టికి తీసుకరావాలి
- పత్రికలు ఏ పార్టీకి అనుబంధంగా ఉండకుండా నిష్పాక్ష పాతంగా వార్తలు రాయాలి






**అగ్నిధార న్యూస్ మంథని :** మీడియా మిత్రులు అందరూ సమిష్టితో ఉండి ఎలాంటి బేదాభిప్రాయాలు లేకుండా పని చేయాలని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను మంత్రి శ్రీధర్ బాబు చేతుల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... కార్మికులకు కర్షకులకు అందరికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ఏర్పడడం చాలా సంతోషకరమని సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మంథని ప్రాంతానికి మంచి పేరు ప్రాఖ్యతలు తీసుకరావాలని మంత్రి కోరారు. డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను మంచి ఆలోచన దృక్పధంతో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. మంచి కార్యక్రమాలు కూడా చేపట్టాలని కోరారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం మీడియా అని అన్నారు. ఆనాడు మంత్రి గా ఉన్న సమయంలో అప్పుడు ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాత్రికేయులకు వారి సంక్షేమం కొరకు స్థలాలను కూడా కేటాయించడం జరిగిందన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో పాత్రికేయ రంగంలోకి కొత్తగా పాత్రికేయులు రావడం జరిగింది. వారి సంక్షేమం కొరకు ఆలోచన చేయాల్సిన బాధ్యత తనపై ఉందని వారి సంక్షేమానికి కూడా తప్పకుండా కృషి చేస్తానన్నారు. మీడియా ప్రపంచ వ్యాప్తంగా అతి శక్తి వంతమైందని ప్రజల సమస్యలను ప్రభుత్వానికి పాలకుల దృష్టి తీసుకరావాలన్నారు. పత్రికలు ఏ యొక్క పార్టీకి అనుబంధంగా ఉండకుండా నిష్పాక్ష పాతంగా వార్తలు రాయాలని కోరారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. కరీంనగర్ లోని పార్చూన్ మెడికేర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ ముప్పిడి రాజశేఖర్ రెడ్డి సహకారంతో సుమారు 300 మందికి పైగా గుండెకు సంబంధించి ఈకో ఈసీజీ రక్త మధుమేహ పరీక్షలు నిర్వహించారు. అలాగే సహాయ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఆప్తమాలజిస్ట్ బుద్ధార్తి సతీష్ కుమార్ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జబ్బర్ ఖాన్, సహాయ కార్యదర్శి లు మధుర బోయిన కిషన్ యాదవ్,మాటేటి కుమార్ కోశాధికారి గడిపల్లి అజయ్ కుమార్,సలహాదరు నాగెల్లి రాజబాబు, మండల కన్వీనర్ సిలివెరి మహేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటి వాసు గౌడ్, కమిటీ సభ్యులు గువ్వల రమేష్, ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేడగొని వెంకటేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి ,మే 01:** ప్రభుత్వ ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇటీవల ఫలితాలు పొందిన మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాల, మైనారిటీ బాలికల గురుకుల కళాశాల 10వ తరగతి , ఇంటర్ విద్యార్థులు కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. మంథని లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించిందని, అత్యుత్తమ మార్కులు సాధించిన ఎం అజయ్ కుమార్ 573, ఆర్ అభినవ్ 566, ఆర్ కౌశిక్ భార్గవ్ 563,పి .చందు 561,డి.శివ చరణ్ తేజ 558 మార్కులు విద్యార్థులను, ఫలితాలు రావడానికి కష్టపడ్డ ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలురు (మంథని) 96శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. జె, శ్రీనివాస్ ఎంపీసీ 983 మార్కులు, జే సంతోష్ 963 అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, ఫలితాలు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మంథని లో ఉన్న బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 93 శాతం విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారని , మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం టాపర్లుగా నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్, మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అస్మా జబీన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి సహాయం

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలంలోని జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అని చెప్పుకోవచ్చు. ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ నిరంతరం ప్రజాసేవ చేస్తూ ప్రజలతోనే మమేకమవుతూ వారికి ఏ కష్టం వచ్చినా తన సొంత కష్టంగా భావించి ట్రస్టు ద్వారా అనేక పేద ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అనేది పేద ప్రజలకు అండగా ఉంటుందనే భరోసాను కల్పిస్తున్నారు. పేదింటి టి ఆడపిల్లల పెళ్లిలకు మేనమామ కట్నం కింద 21000 తో పాటు పట్టుచీరను కానుకగా అందిస్తున్నారు. తాజాగా కడ్తాల్ మండలం సాలార్పూర్ గ్రామానికి చెందిన నినావత్ అనిత చందర్ దంపతుల కుమార్తె స్వాతి వివాహానికి 21000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ డైరెక్టర్ లయక్ అలీ నాయకులు జైపాల్ గోపాల్ అంజి శ్రీకాంత్ బన్సీ దాస్య మల్లేష్ రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కల్వకుర్తి పట్టణంలో ఆకస్మికంగా రైస్ మిల్లు తనిఖీ

**రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలో అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి ఆకస్మికంగా పట్టణంలోని రైస్ మిల్లు తనిఖీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, పట్టణంలోనే ఒక రైస్ మిల్లులో రైతులను మోసం చేస్తున్నారంటూ రెండు రోజుల క్రితం రైతులు ధాన్యానికి నిప్పు పెట్టి నిరసన తెలపడంతో ఎమ్మెల్యే అధికారులతో కలిసి అకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. నాణ్యమైన ధాన్యానికి సైతం తరుగు పేరుతో రైతులను మోసం చేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిల్లర్లను హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామందున రైతులను ఇబ్బంది పెట్టకుండా వారికి సహకరించాలని నిబంధనల ప్రకారం వారు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవం రోజే స్వర్ణకార్మికుడు మృతి చెందడం బాధాకరం

**బలవన్మరణాల వల్ల మన కుటుంబాలు అనాధలుగా**

**మారడం తప్ప ఒరిగేది ఏమీ లేదు**

**మంచి రోజుల కోసం వేచిచూద్దాం**

**వనపర్తిజిల్లా స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు కొండోజు గోపీనాథ్**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** ప్రపంచవ్యాప్తంగా మే డే రోజున ఒక స్వర్ణ శిల్పిని కోల్పోవడం బాధాకరమని వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు కొండోజు గోపీనాథ్ అన్నారు. మే మొదటి రోజు కార్మిక దినోత్సవము నాడు స్వర్ణకారుడు కపిలవాయి వరదాచారి ఆర్థిక పరిస్థితి బాగలేక బంగారం పనులు లేక గురువారం బలవన్మరణానికి పాల్పడ్డాడు అని బంగారం రేటు పెరుగుదల చిన్న చిన్న పట్టణాల్లో కార్పొరేట్ వ్యవస్థలు రావడం.. బంగారం పనులు లేకపోవడంతోఈ పోటీ ప్రపంచంలో పోటీ పడలేక తనువు చాలించాడని స్వతంత్ర భారతావనిలో ఇంతవరకు ఏ ప్రభుత్వాలు కూడా స్వర్ణకారులను ఆదుకోలేదని స్వర్ణకారులు తొందరపాటు నిర్ణయాలతో కుటుంబ సభ్యులు అనాధలుగా మిగిలిపోవడంతప్ప ఒరిగేది ఏమీ లేదని, తమ మరణం వల్ల తమ కుటుంబాలకు నష్టం జరుగుతుందని, ప్రతి కార్మికుడు మంచి రోజుల కోసం ఎదురు చూడాలి కానిఇలాంటి తొందరపాటునిర్ణయాలు తీసుకోవద్దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## 139వ, కార్మికుల దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ..



**గ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే 1** మందమర్రి ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు వడ్లకొండ రంజిత్ గౌడ్,ఆధ్వర్యంలో.. ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు,సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంశెట్టి నరేందర్ ఆదేశానుసారంగా మందమర్రి పాత బస్టాండులో ఫ్లైఓవర్ కింద జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. కాంట్రాక్టు కార్మికులు, వివిధ సంఘాల నాయకులు,ఆటో యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు రంజిత్ గౌడ్ మాట్లాడుతూ... అమెరికాలోని చీకాగో నగరంలో లో 1886వ సంవత్సర%శీ%లోని జరిన కార్మిక ఉద్యమంలో రోజుకు,8 గంటలు పని వేళలు మాత్రమే వుండాలి అని ఉద్యమం యొక్క ముఖ్య ఊద్దేశం.ఆ ఉద్యమంలో లక్ష మంది కార్మికులు పాల్గొనడం జరిగింది.కార్మికులను అనిచివేసేందుకు జరిగిన కాల్పుల్లో వంద మందికి పైగా కార్మికులు మరణించడం జరిగింది.ఆ చనిపోయిన వంద మందికి గుర్తుగా ప్రతి సంవత్సరం,మే 1వ తారీఖున మే డే జరుపుకోవడం జరుగుతుందని, రంజిత్ గౌడ్ తెలిపారు.

http://www.agnidharanews.com
అగ్నిధార

# మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు
- పట్టణంలో 410 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు



**అగ్నిధార న్యూస్ మంథని :** మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.గురువారం మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం, ఇందిరా మహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేసిన 2.5 లక్షల విలువ గల మొబైల్ క్యాంటీన్, మార్కెట్ ఏరియాలో 5 లక్షల విలువగల నైనిక నైటీస్ , ఫ్యాషన్ వేర్ మ్యాచింగ్ సెంటర్ మంత్రి ప్రారంభించారు. పాత పాల కేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనువైన స్థలం పరిశీలించారు. మొబైల్ క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి అధికారులతో కలిసి టిఫిన్ చేసి చేశారు.

**ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..**

మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు.

మంథని పట్టణంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం ద్వారా 10 మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథని లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ది పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని మంత్రి తెలిపారు. మంథని పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి జాబితాలో 410 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, ఇండ్ల స్థలం లేని వారికి కూడా పంపిణీ చేసేందుకు ప్రభుత్వ స్థలం గుర్తించే కార్యక్రమం కలెక్టర్, ఆర్డిఓ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ప్రజలు ఓపికతో ఉండాలని ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి పేర్కొన్నారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...**

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద క్యాంటీన్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి వివిధ అంశాలలో మహిళలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ ప్రారంభం





**అగ్నిధార న్యూస్,( రామగుండం )** వేసవిలో 1నుండి 7వ తరగతి విద్యార్థుల కొరకు రామగుండం కార్పొరేషన్ మూడో డిజైన్ అన్నపూర్ణ కాలనీలోని యుపిఎస్ దుర్గాయ పల్లె పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య పట్ల ఆసక్తి పెంపొందిస్తారని పాఠశాల హెచ్ఎం రేణుక తెలిపారు.. పిల్లలకు డ్రాయింగ్ , కథల పుస్తకాలు చదివించడం మొదలైనవి చేపడతారనీ ఈ కార్యక్రమం నిర్వహణకై ఒక వాలంటీర్ని నియమించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమం మే 1వ తేదీ నుండి మొదలుకొని జూన్ 10వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు క్యాంపు నిర్వహణ జరుగుతుందనీ ,తల్లిదండ్రులు స్థానికులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపర్చు కోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రేణుక కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వాలంటీర్ మౌనిక మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కండిషన్ల తిరకాసులు

**వరంగల్ :** ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే.. ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోంది. విడతల వారీగా నగదును లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో వేస్తోంది. అయితే.. ప్రభుత్వం రూ.5 లక్షలకు తోడు.. ఇంకా కొంచెం డబ్బులు కలిపి మంచిగా ఇల్లు కట్టుకోవాలని చాలామంది అనుకున్నారు. కానీ.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపే నిర్మించుకోవాలని ప్రభుత్వం షరతు పెడుతుండటంతో.. లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రంలో 70 వేల 122 ఇళ్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో 2వేల 830 మంది లబ్ధిదారులు పునాదిని పూర్తి చేసుకున్నారు. సుమారు 280 మందికిపైగా 600 చదరపు అడుగులకుపైగానే ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. దీన్ని గుర్తించిన అధికారులు మొదటి విడత బిల్లు రూ.లక్ష విడుదలకు నిరాకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునాదిలో మార్పులు చేసుకుంటేనే బిల్లులు అందిస్తామని స్పష్టం చేస్తున్నారు.ఈ పథకంలో భాగంగా సొంత స్థలాలు ఉన్నవారు తమకు నచ్చిన విస్తీర్ణంలో నిర్మాణాలు చేసుకోవచ్చని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని ప్రభుత్వం పలు సందర్భాల్లో వెల్లడించింది. ఇందిరమ్మ మోడల్ ఇళ్లను లబ్ధిదారులకు అందుబాటులో ఉంచింది. ఎలాంటి నిబంధనలను పెట్టబోమని స్పష్టం చేసింది. కానీ తాజాగా అధికారులు 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్యలోనే ఇంటిని నిర్మించుకోవాలని పదేపదే చెబుతుండడంతో లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు.ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలు కాకుండా.. తాము కూడా ఇంటికి అదనంగా ఖర్చు చేసుకుంటున్నామని, ఇప్పుడు నిబంధనలు విధిస్తే ఎలా అని లబ్ధిదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. 600 చదరపు అడుగులు దాటితే బీపీఎల్ పరిధిలోకి రారని అధికారులు వివరిస్తున్నారు. పేదల ఇళ్లను 400 చదరపు అడుగుల్లోనే నిర్మించాలని.. ప్రభుత్వం అదనంగా 200 చదరపు అడుగులకు పెంచిందని గృహ నిర్మాణ శాఖ చెబుతోంది. 5వ తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఉండాలనే నిబంధనను విస్తృతంగా ప్రచారం చేయాలని.. క్షేత్రస్థాయి అధికారులకు ఉన్నతాధికారులు ఆదేశాలు ఇస్తున్నారు. నిబం ధనల ప్రకారం కాకుండా.. నచ్చినట్టు కట్టుకుంటే బిల్లులు రావనే విషయంపై అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు.



**తాపీ మేస్త్రీలకు ఫుల్ డిమాండ్**

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో సమస్యలు ఎదురవుతున్నాయి. కచ్చితంగా లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరిగింది. అయితే ఈ పథకం ముదుకు సాగాలంటే.. భవన నిర్మాణ పనులు చేపట్టే తాపీ మేస్త్రీలు కీలకం. కానీ ప్రస్తుతం సరిపడా లేరు. దీంతో ప్రభుత్వ ఆదేశంతో అధికారులు దృష్టిపెట్టారు. గ్రామాల్లో కొరత ఉండటంతో.. ఎంపిక చేసిన కొందరికి శిక్షణ ఇప్పించేందుకు కసరత్తు చేస్తున్నారు.యువత అన్ని రంగాల్లో పని చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కానీ భవన నిర్మాణ రంగానికి వచ్చేసరికి విముఖత కనబరుస్తున్నారు. దీంతో శిక్షణ ఇప్పించడం కూడా అధికారులకు కష్టంగా మారుతోంది. అయినా కొందరిని ఎంపిక చేసి.. నిర్మాణ పనుల్లో ఎదురయ్యే ఆటంకాలు, మెలకువలు ఇతర అంశాలపై నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించనున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోంది. ఆ ఖర్చుతోనే దృఢమైన నిర్మాణం ఎలా చేపట్టాలి, పునాది ఎలా ఉండాలి, సిమెంటు, ఇసుక, కంకర ఎంత పరిమాణంలో వినియోగించాలి, గోడ గట్టిగా ఉండాలంటే ఏంచేయాలి, స్లాబ్‌లో ఇనుము ఎంత వాడాలి ఇతర అంశాలపై అయిదు రోజులపాటు భోజన సౌకర్యంతో శిక్షణ ఇప్పించనున్నారు. ఇందిరమ్మ ఇళ్లే కాకుండా.. భవిష్యత్తులో ఇతర ప్రైవేటు భవన నిర్మాణాల్లోనూ వీరికి ఉపాధి లభించేలా చేస్తామని అధికారులు భరోసా ఇస్తున్నారు.కొరత లేకుండా చేసేందుకు మహిళా తాపీమేస్త్రీలను కూడా ప్రభుత్వం రంగంలోకి దించుతోంది. తొలిసారిగా మహబూబ్ నగర్ జిల్లాలో 40 మంది మహిళలు తాపీ మేస్త్రీలుగా శిక్షణ తీసుకున్నారు. వీరికి కూడా న్యాక్ ఆధ్వర్యంలోనే శిక్షణ ఇచ్చారు. గతంలో భవన నిర్మాణ కూలీలుగా పనిచేసిన అనుభవం ఉన్న మహిళలను ఎంపిక చేశారు. వీరికి తక్కువ బడ్జెట్‌లో ఇంటిని ఎలా నిర్మించాలో శిక్షణలో వివరించారు.తెలంగాణతో పోలిస్తే.. ఆంధ్రాలో తాపీ మేస్త్రీలు ఎక్కువగా ఉంటారు. ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఎక్కువ మంది ఉంటారు. ఇప్పటికే హైదరాబాద్ సహా.. తెలంగాణ లోని పలు జిల్లాల్లో వీరు పని చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు తాపీ మేస్త్రీల కొరత రావడంతో.. ప్రస్తుతం వీరికి డిమాండ్ పెరిగింది. ఆంధ్రా సరిహద్దు జిల్లాల్లో కొందరు లబ్ధిదారులు ఇప్పటికే వీరిని సంప్రదించారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఆంధ్రా ప్రాంతానికి తాపీ మేస్త్రీలు పనులు చేస్తున్నారు.

## ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు




**అగ్నిధార న్యూస్ మంథని :**అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా గురువారం మంథని పట్టణంలో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మంథని కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి భవాని ఆధ్వర్యంలో మే డే దినోత్సవ వేడుకలను న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి భవాని మాట్లాడుతూ..... కార్మికుల హక్కుల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థ పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పాల్ జూనియర్ సివిల్ జడ్జీ కీర్తి సింహ, ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి బి. అనురాద, బార్ అసోషియేషన్ అధ్యక్షులు హరిబాబు, ఉపాధ్యక్షులు రఘోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్ రెడ్డి, ఎపిపి సందీప్, ఎజీపి బి.ఆంజనేయులు, సహాయ కార్మిక సంక్షేమ అధికారి రవీందర్, న్యాయవాదులు శశి భూషణ్ కాచే, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## రాజీవ్ వికాస పథకం
## కేటగిరి 1, 2లకు పూర్ రెస్పాన్స్

**కరీంనగర్ :** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి.. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద లబ్ధిదారులకు రాయితీపై రుణాలు ఇవ్వనున్నారు. ఆ రుణాలతో సొంతంగా వ్యాపారాలను ప్రారంభించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ పథకానికి సంబంధించి ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యింది. జూన్ 2న మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు.ఈ పథకానికి సంబంధించి తొలుత కేటగిరీ 1, 2 కింద రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ కేటగిరీల్లో ఆశించిన దానికంటే తక్కువగా దరఖాస్తులు వచ్చాయి. దీంతో అందరు దరఖాస్తుదారులకు లబ్ధి చేకూరేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. కేటగిరీ-1 కింద వంద శాతం రాయితీతో రూ.50 వేల విలువైన యూనిట్లు, కేటగిరీ-2 కింద 90 శాతం రాయితీతో రూ.లక్ష విలువైన యూనిట్లు మంజూరు కానున్నాయి.రాజీవ్ యువ వికాసం పథకానికి మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ లబ్ధిదారులు 16.23 లక్షల మంది దరఖాస్తు చేశారు. ఇందులో 1.32 లక్షల దరఖాస్తులు కేటగిరీ-1, 2 కింద వచ్చాయి. ఈ కేటగిరీల కింద 2.8 లక్షల మందికి సహాయం చేయాలన్నది లక్ష్యం. ఇందుకోసం ప్రభుత్వం అనుమతులు కూడా మంజూరు చేసింది. కానీ దరఖాస్తులు ఆశించిన దాంట్లో సగం కూడా రాలేదు.ఎస్టీ కార్పొరేషన్ పరిధిలో రెండు కేటగిరీల కింద దాదాపు 62 వేల మందికి లబ్ధి చేకూర్చాలని భావిస్తే.. 4 వేల మంది కూడా దరఖాస్తు చేసుకోలేదు. ఈబీసీ కేటగిరీలోనూ 33 వేల మందికి లక్ష్యంగా పెట్టుకుంటే.. 2,500 దరఖాస్తులు కూడా రాలేదు. మొత్తంగా అన్ని కార్పొరేషన్ల పరిధిలో కేటగిరీ-1, 2 కింద నిర్ణయించిన లక్ష్యంలో సగం దరఖాస్తులు కూడా రాలేదు. ఈ నేపథ్యంలో.. ఈ కేటగిరీల కింద దరఖాస్తు చేసినవారికి రుణాలిచ్చి.. మిగతా నిధుల్ని కేటగిరీ-3, 4 రుణాల కింద సర్దుబాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ పథకం కింద రూ.4 లక్షల విలువైన యూనిట్ల కోసం దరఖాస్తులు అత్యధికంగా వచ్చాయి.

## జవాన్లకు సన్ స్ట్రోక్

**ఖమ్మం :** కర్రె గుట్టల్లో మావోయిస్టుల కోసం వేట కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లోని ఈ ప్రాంతంలో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతో పాటు పలువురు ముఖ్యమైన నేతలు తలదాచుకున్నారన్న సమాచారంతో.. భద్రతా బలగాలు విస్తృతమైన గాలింపు చర్యలు చేపట్టాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఈ ఆపరేషన్‌లో ఇప్పటికే పలువురు మావోయిస్టులు హతమయ్యారు. తాజాగా.. జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.భద్రతా బలగాలు డ్రోన్లు, హెలికాప్టర్లను ఉపయోగిస్తూ అణువణువు గాలిస్తున్నాయి. గ్రేహౌండ్స్, ఛత్తీస్‌గఢ్ డీఆర్జీ, సీఆర్పీఎఫ్ వంటి వివిధ దళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తించేందుకు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లు కూడా రంగంలో ఉన్నాయి. ఈ ప్రాంతం మావోయిస్టులకు సురక్షితమైన స్థావరంగా ఉండటంతో.. భద్రతా బలగాలు అడుగడుగునా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. ఆపరేషన్ ముగిసే వరకు ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది.దాదాపు 10 వేల మందికి పైగా భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం అడవుల్లో కూంబింగ్ చేస్తున్నాయి. సోమవారం రాత్రి నుంచే కర్రె గుట్టలను అన్నీ వైపులా చుట్టుముట్టాయి. కర్రె గుట్టల చుట్టూ తూర్పున భద్రాద్రి- కొత్తగూడెం జిల్లా చర్ల, దక్షిణాన ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలు, ఉత్తరాన పూజారి కాంకేర్, పశ్చిమాన ఇంద్రావతి నది ప్రాంతాల్లో కూంబింగ్ కొనసాగుతున్నది.అయితే గత మూడు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ములుగు జిల్లాలో 40 నుంచి 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బండరాళ్ల కారణంగా మరో రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే 40 మందికి పైగా వడదెబ్బకు గురికాగా, ఆర్మీ హెలికాప్టర్‌లో దగ్గర్లోని వెంకటాపురం, భద్రాచలం ప్రభుత్వ హాస్పిటళ్లకు తరలించారు. కొందరిని రోడ్డు మార్గాన వరంగల్‌కు పంపించి చికిత్స అందిస్తున్నారు.కర్రె గుట్టల్లో కూంబింగ్ చేయడం అతి పెద్ద సవాల్ అని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. గతేడాది జులైలో కూడా గుట్టల పైకి కూంబింగ్‌కు వెళ్లిన భద్రతా బలగాలు.. ప్రతికూల వాతావరణంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. ఓవైపు ఎండ, మరోవైపు వానలో గుట్టలు ఎక్కుతూ దిగుతూ నాలుగు రోజుల పాటు 60 కిలోమీటర్ల దూరం నడిచారు. ఈ క్రమంలో జవాన్లు నడవలేని స్థితికి చేరుకున్నారు. గుట్టల్లో చిక్కుకున్న వారందరినీ స్థానికుల సహాయంతో గుర్తించి.. ఆర్మీ హెలికాప్టర్లలో హాస్పిటల్స్‌కు తరలించాల్సి వచ్చింది.

## కాలుష్యం వెదజల్లుతున్న రెడీమిక్స్ ప్లాంట్

**రంగారెడ్డి :** ఎలాంటి ప్రభుత్వ అమతి లేకుండా కాలుష్యం వెదజల్లే రెడీమిక్స్ ప్లాంట్ కొనసాగుతుంది. ఇటీవలనే పొంచి ఉన్న కాలుష్యం... రోగాల బారిన ప్రజలని లో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పం దించి రెడ్ మిక్స్ ప్లాంట్ కు నోటీసులు జారీ చేశారు. కానీ ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో స్థానికులు రెడ్ మిక్స్ ప్లాంట్ పై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే శంషాబాద్ మండల పరిధి లోని నర్కూడ గ్రామంలో గత కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా రెడీమిక్స్ ప్లాంటు కొనసాగుతోంది. 111 జీవో పరిధిలో నిర్వహిస్తున్న ఈ ప్లాంట్ కారణంగా నిత్యం తీవ్రమైన కాలుష్యం వెదజల్లుతుంది.దీంతో స్థానికులు పలుసార్లు పంచాయితీ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు తమ సమస్యను వెల్లిబుచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి ప్రచురితమైంది. దీంతో దీంతో అధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్కూడ గ్రామపంచాయతీ కార్యదర్శి వజ్ర లింగం సదరు రెడీమిక్స్ ప్లాంటు నిర్వాహకులకు ఎంపీడీవో మున్నీ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేశారు. రెడీమిక్స్ ప్లాంట్ నిర్వహణకు ఉన్న పత్రాలు, ఇతరత్రా అనుమతులను మూడు రోజుల్లో మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని అందులో పేర్కొన్నారు.కానీ గడువు దాటినా సదరు రెడీమిక్స్ ప్లాంట్ నిర్వాహకులు ఇప్పటివరకు తమ ప్లాంట్ కు సం బంధించి ఎలాంటి అనుమతి పత్రాలు అందజేయకపోవడం విడ్డూరం.



# 'హిట్ 3'లోని వయెలెన్స్‌ని ఎంజాయ్ చేస్తారు

"హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన 'హిట్: ది ఫస్ట్ కేస్, హిట్: ది సెకండ్ కేస్' రెండూ కూడా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్. 'హిట్: 3'లో యాక్షన్, వయొలెన్స్ కథ డిమాండ్‌ని బట్టి వచ్చాయి. ఇది రెగ్యులర్ సినిమాల్లా ఉండదు. సహజంగా కుదిరిన కొన్ని అంశాలు విజిల్స్ వేయించేలా ఉంటాయి" అని హీరో నాని చెప్పారు. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని, శ్రీనిధీ శెట్టి జంటగా నటించిన చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ సినిమా నేడు పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. ఈ సందర్భంగా నాని పంచుకున్న విశేషాలు. 'హిట్ 3' షూటింగ్ కోసం దేశమంతా తిరిగాం. అలాగే ప్రమోషన్స్ కోసం కూడా దేశం మొత్తం తిరిగాం... ఆడియన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. 'హిట్ 3' చూడాలని వారు ఫిక్స్ అయిపోయారు. సినిమా విడుదల కాక ముందే అలాంటి ఒక ?పాజిటివ్ వైబ్ రావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ చిత్రంలోని వయొలెన్స్ డిస్టర్బ్ చేసేలా ఉండదు. 'సలార్' సినిమాలోని యాక్షన్‌ని ఎంజాయ్ చేసినట్లు 'హిట్ 3' యాక్షన్‌ని కూడా ఎంజాయ్ చేస్తారు. చిన్నపిల్లలు ఈ సినిమా చూడొద్దనే 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారు. నా కొడుక్కి కూడా ఈ మూవీ చూపించను. ఈ సినిమా నేనే చేయడానికి కారణం ఏంటి? అనేది సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకే అర్థం అవుతుందని భావిస్తున్నాను. వయొలెంట్ సినిమాలు చేయడాన్ని నేను ట్రాన్స్‌ఫర్మేషన్‌గా చూడటం లేదు. ప్రతి సినిమానీ కొత్త జానర్‌లో చేయాలని ప్రయత్నం చేస్తాను. 'జెర్సీ, హాయ్ నాన్న, దసరా'... ఇప్పుడు 'హిట్ 3'... ఇవన్నీ వైవిధ్యమైన జానర్లలో చేసిన సినిమాలే. 'హిట్ 3' వైవిధ్యమైన జానర్ సినిమా. అన్ని వర్గాలు అని కాకుండా ఓ వర్గం ప్రేక్షకులను మెప్పించినా కచ్చితంగా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. నేను నా పనిని చాలా ఎంజాయ్ చేస్తాను. అందుకే నాకు రా అండ్ ఇంటెన్స్ క్యారెక్టర్స్ చేయడం కష్టంగా అనిపించదు. శైలేష్ కొలను 'హిట్' లాంటి ఇంటెన్స్ యాక్షన్ సినిమాలు తీస్తున్నాడు కానీ, తన మాటల్లోనే జోకులు పేలిపోతుంటాయి. తనకి ఒక మంచి కామెడీ స్క్రిప్ట్ రాయమని చెప్పాను. ఈ మధ్య ప్రేక్షకులు థియేటర్స్‌కి రావడం లేదని తరచుగా వింటున్నాం. ఆ మాట తప్పు. వారిని థియేటర్లకు రప్పించే కంటెంట్‌తో సినిమాలు తీయడం మేకర్స్ బాధ్యత. 'హిట్ 3' అడ్వాన్స్ టికెట్ బుకింగ్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మన సినిమా మాత్రమే హిట్ కావాలనుకోవడం తప్పు. అన్ని సినిమాలు బాగా ఆడితేనే మన సినిమా ఇంకా బాగా ఆడుతుంది. ఇండస్ట్రీలోని వారందరూ అన్ని సినిమాలూ హిట్టవ్వాలని కోరుకోవాలి.. అప్పుడే ఇండస్ట్రీ బాగుంటుంది. ఇక చిరంజీవిగారి అభిమాని అయిన నేను ఆయనతో సినిమా నిర్మించనున్నానంటే ఇంకా జీర్ణించుకోలేకపోతున్నా (నవ్వుతూ).. ఇదొక ప్రౌడ్ మూమెంట్. శ్రీకాంత్ ఓదెల చెప్పిన కథ చిరంజీవిగారికి నచ్చడంతో ఆయన చేసేందుకు ఒప్పుకున్నారు. నా తర్వాతి సినిమా 'ప్యారడైజ్' కూడా సరికొత్త కథాంశంతో ఉంటుంది.

## దాని మీద గట్టిగా రియాక్ట్ అవ్వాలని ఉంది.. కాని ఎందుకు ఈ గొడవలు అంటున్న బన్నీ వాసు



అల్లు కాంపౌండ్ సపోర్ట్‌తో నిర్మాతగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు బన్నీ వాసు. నిర్మాతగా ఆయన తీసే సినిమాలకి ప్రేక్షకాదరణ బాగానే ఉంటుంది. ఇక సినిమా ప్రమోషన్స్ సమయంలో ఆయన చేసే కామెంట్స్ కొన్ని వివాదాస్పదం కూడా అవుతుంటాయి. తాజాగా బన్నీ వాసు శాంతి సందేశం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తన సోషల్ మీడియా పేజ్‌లో బన్నీ వాసు.. ఓ విషయం మీద గట్టిగా రియాక్ట్ అవ్వాలని అనిపిస్తుంది. కాని ఇప్పుడు ఎందుకీ గొడవలు . శాంతి.. శాంతి.. శాంతి..!' అంటూ పోస్ట్ పెట్టారు. దీంతో ఆయన దేనిపై తన అసహనాన్ని వెళ్లగక్కారనే దాని గురించి సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. బన్నీ వాస్ ఏ అంశంపై ఇలాంటి కామెంట్ చేశారా అనే దానిపై చర్చ నడుస్తుంది.. అయితే.. ఇటీవల సింగిల్ ట్రైలర్‌లో కొన్ని డైలాగ్స్ వివాదానికి దారి తీయగా.. దీనిపైనే ఆయన పోస్ట్ పెట్టారని కొందరు ముచ్చటించుకుంటున్నారు. సింగిల్ మూవీ డైలాగ్ వివాదం ఏంటంటే ట్రైలర్‌లో.. శ్రీవిష్ణు 'శివయ్యా..' అని అరుస్తూ ఉంటాడు. దానిపై విష్ణు అసంతృప్తిగా ఉన్నారనే టాక్ వినిపించింది. అందుకు కారణం మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప టీజర్‌లో ఆయన శివయ్య అని గట్టిగా అరిచారు. దానిపై తెగ ట్రోలింగ్ నడిచింది. దానిని బేస్ చేసుకొనే సింగిల్' ట్రైలర్‌లోనూ శ్రీ విష్ణు 'శివయ్యా' అంటూ వెటకారం చేసేలా అరవడం , ట్రైలర్ చివర్లో 'మంచు కురిసిపోతుందని' అంటూ శ్రీవిష్ణు డైలాగ్ చెప్పడం కూడా కొంత వివాదాస్పదం అయింది. వివాదం ముదురుతుంది అనుకున్న సమయంలో శ్రీ విష్ణు వీడియో విడుదల చేస్తూ.. కన్నప్ప టీమ్ మేము వాడిన డైలాగ్స్ కి హర్ట్ అయ్యారని తెలిసింది. అది కావాలని చేసింది కాదు. తప్పుగా కన్వే కావడంతో వెంటనే మేము స్పందించి ఆ డైలాగ్స్ తీసేస్తున్నాము. ఆ డైలాగ్స్ సినిమాలో కూడా ఉండవు. హర్ట్ చేద్దామనే ఉద్దేశం అయితే లేదు. ప్రజెంట్ జనరేషన్ వాడే సినిమా రిఫరెన్స్ లు, మీమ్స్ సినిమాలో ఎక్కువగా ఉన్నాయి. ఆ ప్రాసెస్ లోనే చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, అల్లు అరవింద్ గార్ల డైలాగ్స్ కూడా వాడాము. ఒక పాజిటివ్ గానే కామెడిగానే ఇవన్నీ చేసాము. అలాంటివి మీకు ఎవరికైనా ఇబ్బంది కలిగిస్తే సారీ అని అన్నాడు.

## శర్వానంద్ పీరియాడిక్ ఫిలిం.. 'భోగి' కాన్సెప్ట్ వీడియో రిలీజ్



ఇరవై ఎకరాల్లో శర్వానంద్ 'భోగి' ఆరంభించారు. శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో కేకే రాధామోహన్ నిర్మిస్తున్న చిత్రానికి 'భోగి' టైటిల్ ఖరారైంది. ఈ రూరల్ బ్యాక్‌డ్రాప్ పీరియాడికల్ యాక్షన్ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా మరో హీరోయిన్ డింపుల్ హయతి ఓ లీడ్ రోల్ చేస్తున్నారు. కాగా 'ఫస్ట్ స్పార్క్' అంటూ ఈ సినిమా కాన్సెప్ట్ వీడియోను విడుదల చేసి, ఈ సినిమాకు 'భోగి' టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లుగా, బుధవారం నుంచి ఈ సినిమా చిత్రీకరణ మొదలైనట్లుగా యూనిట్ వెల్లడించింది. "1960 నేపథ్యంలో ఉత్తర తెలంగాణ-మహారాష్ట్రల ప్రాంతంలో వింటేజ్ సెట్టింగ్‌తో 'భోగి' సినిమా అద్భుతంగా ఉంటుంది. ప్రొడక్షన్ టీమ్ ఆరు నెలలు కష్టపడి, దాదాపు 20 ఎకరాల్లో భారీ సెట్ వేశారు. విధి, పోరాటం, మార్పు, తిరుగుబాటు అంశాల మేళవింపుతో ఈ సినిమా కథనం ఉంటుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను రిలీజ్ చేస్తాం. ఈ సినిమాకు కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా చేస్తున్నారు" అని చిత్రబృందం పేర్కొంది.



## కింగ్... జాకీ... క్వీన్

దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తీ తరేజా లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా 'కేజేక్యూ: కింగ్ జాకీ క్వీన్'. 1990 నేపథ్యంలో సాగే ఈ పీరియాడికల్ క్రైమ్ డ్రామాకు కేకే దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను హీరో నాని లాంచ్ చేశారు. 'ఈ సిటీ, గన్ను... రెండూ ఒక్కటే. యవ్వని చేతిలో ఉండతో వాని మాట వింటది', 'మగాడు గెలుచుకుంటాడు. కానీ వాడు లాక్కుంటాడు. మరి... నువ్వేంటి?' 'పెద్దదైనా చిన్నదైనా రిస్క్ ఒక్కటే... చేసేదేదో పెద్దగా చేద్దాం... వాళ్లో.. మనమో...' అనే డైలాగ్స్ టీజర్‌లో ఉన్నాయి. రాజు పాత్రలో దీక్షిత్ శెట్టి, క్వీన్‌గా యుక్తీ తరేజా, జాకీ ?్రతలో శశి ఓదెల నటించారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ%-% "నాలో ఉన్న ప్రతిభను ?ోత్సహిస్తూ, నన్ను స?ోర్ట్ చేస్తున్న తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాం" అని తెలి?రు. "దీక్షిత్, శశి నాకు మంచి మిత్రులై ?ోయారు. ఈ సినిమాకి మీ అందరి సపోర్ట్ కావాలి" అని చెప్పారు యుక్తీ తరేజా. "ఈ సినిమా చాలా ఎగ్జైటింగ్‌గా ఉంటుంది" అని పేర్కొన్నారు శశి. "ఈ సినిమా గురించి చెప్పడం కంటే మీరు (ఆడియన్స్) చూస్తేనే బాగుంటుందని నా ఫీలింగ్. సినిమా రిలీజ్ తర్వాత నేను మాట్లాడతాను" అన్నారు కేకే. ఛాయాగ్రాహకుడు నాగేశ్ మాట్లాడారు. ఈ సినిమాకు సంగీతం: పూర్ణచంద్ర తేజస్వి.

## హిట్ 4 హీరో అలా తెలిసింది.. ఏసీపీ వీరప్పన్‌గా చెన్నై సూపర్ కింగ్ ఫ్యాన్



హిట్ ఫ్రాంచైజీలో వస్తున్న ప్రతి సినిమా కూడా ప్రేక్షకులకి మంచి కిక్ ఇస్తుంది. నాని నిర్మాణంలో ఈ చిత్రాలు రూపొందుతుండగా, ప్రతి సినిమా కూడా ఒకటిని మించి ఇంకోటి అనేలా ఉంది. హిట్1 లో విశ్వక్ సేన్ నటించగా, ఆ మూవీ చివరిలో హిట్ 2 హీరో అడివి శేష్ అని రివీల్ చేశారు. ఇక 'హిట్ 2' క్లైమాక్స్ తర్వాత సీన్‌లో 'హిట్ 3'లో హీరోగా అర్జున్ సర్కార్ పాత్ర నేచురల్ స్టార్ నాని చేస్తున్నట్టు రివీల్ చేశారు. హిట్ 3 చిత్రం ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటికే అమెరికాలో ప్రీమియర్స్ పడ్డాయి. మూవీ చూసిన వారందరు కూడా మూవీపై పాజిటివ్‌గానే స్పందిస్తున్నారు. ఇక 'హిట్ 4'లో హీరోను 'హిట్ 3' ఎండింగ్‌లో చూపించడం విశేషం. 'హిట్ 4'లో హీరో కార్తీ అని కొన్ని రోజుల క్రితం సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. కార్తీకి సంబంధించిన కొన్ని సన్నివేశాలని హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో షూట్ చేయడంతో ఆ విషయం బయటకు వచ్చింది. మూవీ లీక్స్‌పై దర్శకుడు శైలేష్ కొలను సోషల్ మీడియా వేదికగా కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. అయితే హిట్ 3 రిలీజ్ సందర్భంగా హిట్ 4 హీరోని అఫీషియల్‌గా ప్రకటించారు. సీపీ వీరప్పన్ పాత్రలో కార్తీ ఛార్జ్ తీసుకున్నారు. త్వరలో సిల్వర్ స్క్రీన్ మీద రిపోర్ట్ చేయనున్నారు. మరో ఆసక్తికర విషయం ఏంటంటే%ొ% 'హిట్ 4'లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానిగా కార్తీ సందడి చేయనున్నారు. కార్తీ గతంలో చాలా సార్లు పోలీస్ ఆఫీసర్‌గా నటించాడు. మాస్ మహారాజ్ రవితేజ హీరోగా రాజమౌళి తీసిన 'విక్రమార్కుడు సినిమాని 'ఖాకి పేరుతో రీమేక్ చేశారు. ఈ సినిమా తెలుగులోనూ హిట్ అయ్యింది. త్వరలో విడుదల కానున్న 'వా వాతియార్'లోనూ ఆయనది పోలీస్ రోల్. అందులో కామెడీ చేయనున్నారు. అయితే కార్తీకి తమిళంతో పాటు తెలుగులోను క్రేజ్ ఉంది. ఆయన చేస్తున్న హిట్ 4 చిత్రం తెలుగుతో పాటు తమిళంలో సందడి చేయనుంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com